Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 99487 49799

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 88 విశాఖపట్నం, 11 జనవరి 2024 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

మహా సంక్రాంతి సంబరాలకు చురుకుగా ఏర్పాట్లు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): టీం జీవీఎల్ బృందం నిర్వహిస్తున్న 2024 జీవీఎల్ మహా సంక్రాంతి సంబరాలకు ఆంధ్రాయూనివర్శిటీ ఇంజనీరింగ్ కాలేజ గ్రౌండ్స్‌లో భారీ ఎత్తున సెట్టింగ్‌లు వేస్తున్నారు. వేలాది మంది జీవీఎల్ అభిమానులు టీం జీవీఎల్‌గా ఏర్పడి ఈ కార్యక్రమాలను చురుకుగా నిర్వహిస్తున్నారు. సుమారు 2 లక్షల చదరపు అడుగుల్లో ఒక నమూనా గ్రామాన్ని నిర్మించారు. అనేక రకాల ఆకర్షణలతో ఈ ప్రాంగణం చూపరులను ఆకట్టుకుంటోంది.

బీజేపీ సీనియర్ నాయకులు చెరువు రామకోటయ్య నేతృత్వంలో రాజకీయ పార్టీలకు అతీతంగా అనేక మంది జీవీఎల్ అభిమానులు నగర ప్రజలకు సంక్రాంతి వేడుకల ఆనందం పంచేందుకు సన్నద్ధమయ్యారు. ఆరడగుల ఎత్తున 24 మీటర్ల పొడవైన అతిపెద్ద స్టేజి నిర్మించారు. వివిధ గ్రామాల నుండి కళాబృందాలు ఇక్కడ అనేక రకాల ప్రదర్శనలు నిర్వహిస్తాయి. ప్రఖ్యాతి చెందిన కవులు, కళాకారులు, సినీతారలు, గాయనీ గాయకులు, మెజీషియన్లు ఈ వేదికపైనుండి ప్రేక్షకులను అలరిస్తారు.

అనేక రకాల వస్తువులను సరసమైన ధరలకు అందించేందుకు సుమారు 150 స్టాల్స్‌తో చక్కటి ఎగ్జిబిషన్ కూడా ఏర్పాటైంది. 12వ తేదీ నుండి ముగ్గుల పోటీలు, సంప్రదాయ దుస్తుల పోటీలు నిర్వహిస్తారు.

చంద్రబాబుకు భారీ ఊరట

మూడు కేసుల్లో ముందస్తు బెయిల్

చంద్రబాబుకు భారీ ఊరట దొరికింది. మూడు కేసుల్లో ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఇన్నర్ రింగ్‌రోడ్డు, ఇసుక, మద్యం వ్యవహారాల్లో అక్రమాలు జరిగాయంటూ ఏపీ సీఐడీ కేసులు నమోదు చేసింది. వీటిపై ముందస్తు బెయిల్ కోరుతూ ఉన్నత న్యాయస్థానంలో చంద్రబాబు 3 పిటిషన్లు దాఖలు చేశారు. ఇప్పటికే వాదనలు ముగిసిన నేపథ్యంలో హైకోర్టు నిర్ణయాన్ని ప్రకటించింది. అయితే కేసు విచారణకు సహకరించాలని చంద్రబాబును హైకోర్టు ఆదేశించింది. కేసుకు సంబంధించిన అంశాలను బహిరంగ సమావేశాలు, మీడియా వేదికలపై ఎక్కడా ప్రస్తావించకూడదని పేర్కొంది. విచారణకు పిలవాల్సి వస్తే 48 గంటల ముందు చంద్రబాబుకు నోటీసులు ఇవ్వాలని సీఐడీకి కోర్టు సూచించింది.

ఇన్నర్ రింగ్‌రోడ్డు, ఇసుక, మద్యం వ్యవహారాల్లో అక్రమాలు (మిగతా 2లో)

ఏపీకి మళ్లీ వర్షాలు

బంగాళాఖాతంలో ఏర్పడిన ట్రోఫీ ప్రభావంతో రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వర్షాలు పడతాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఆంధ్రప్రదేశ్, యానాం దిగువ ట్రోపో ఆవరణంలో ఈశాన్య, ఆగ్నేయ గాలులు వీస్తున్నాయి. ట్రోఫీ ప్రభావంతో రాయలసీమ, దక్షిణ కోస్తాలో వానలు పడే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు. ముఖ్యంగా బుధవారం బాపట్ల, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవచ్చునని అన్నారు. దక్షిణ కోస్తా, రాయలసీమలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశం ఉందని చెబుతున్నారు.

గడిచిన రెండు రోజుల్లో (మిగతా 2లో)

వైసీపీకి మరో షాక్

ఏపీలో ఎన్నికల వేళ ప్రజాప్రతినిధులు రాజీనామాల పర్వం కొనసాగుతోంది. ముఖ్యంగా అధికార వైసీపీలో చేపడుతున్న ఇన్ ఛార్జ్‌ల మార్పుల తర్వాత సీట్లు లభించని ఎమ్మెల్యేలు, ఎంపీలు పార్టీని వీడేందుకు సిద్ధమవుతున్నారు. ఇదే క్రమంలో కర్నూలు వైసీపీ ఎంపీ కూడా తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు బుధవారం ప్రకటించారు. అంతే కాదు వైసీపీని వీడుతున్నట్లు ప్రకటించారు. త్వరలో లోక్ సభ స్పీకర్‌ను కలిసి రాజీనామా (మిగతా 2లో)



వైసీపీ గూటికి కేశినేని

టీడీపీ అధిష్ఠానంపై అసంతృప్తిగా ఉన్న విజయవాడ ఎంపీ కేశినేని నాని ఇవాళ సీఎం జగన్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో కలుసుకున్నారు. వైసీపీ నేతలు వెల్లంపల్లి, దేవినేని అవినాష్, అయోధ్య రామిరెడ్డితో కలిసి ఆయన జగన్ తో భేటీ అయ్యారు. వైసీపీలో చేరేందుకు ఆయన సంసిద్ధత వ్యక్తం చేశారు. త్వరలోనే పార్టీలో చేరేందుకు ఆయన సన్నాహాలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో జగన్ తో భేటీ తర్వాత కేశినేని కీలక వ్యాఖ్యలు చేశారు.

2013 నుంచి టీడీపీ కోసం కష్టపడుతున్నానని, చంద్రబాబు పాదయాత్రతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలనూ తన భుజంపై మోశానని కేశినేని నాని వెల్లడించారు. ఓ లక్ష్యంతో టీడీపీలో చేరానని, పనిచేశానన్నారు. పదవుల కోసం ఆశపడకుండా పార్టీ కోసం పనిచేశానన్నారు. అన్నులు అమ్ముకున్నానని, వ్యాపారం కంటే పార్టీయే ముఖ్యం అనుకున్నానని కేశినేని పేర్కొన్నారు.

స్థానిక ఎన్నికల్లో అడిగినేనే కూతురు శ్వేత పోటీకి దించానన్నారు. ఆ తర్వాత చంద్రబాబు ప్రెస్ మీట్ పెట్టించి తిట్టించారన్నారు. తనను పార్టీలో నేతలు ఎన్ని మాటలన్నా కనీసం మద్దతివ్వలేదన్నారు.

జగన్ నిరుపేదల పక్షపాతి అని, చంద్రబాబు మోసగాడని అందరికీ తెలుసని కేశినేని నాని తెలిపారు. కానీ ఇంత పచ్చి మోసగాడని తనకు ఇప్పుడే తెలిసిందన్నారు. చంద్రబాబు వల్ల రాష్ట్రంలో ఎవరికీ ఉపయోగం లేదన్నారు. అందుకే జగన్ తో కలిసి ప్రయాణం చేయాలని నిర్ణయించుకున్నట్లు కేశినేని నాని తెలిపారు. ఎంపీగా రాజీనామా ఆమోదం పొందాకే వైసీపీలో చేరనున్నట్లు కేశినేని వెల్లడించారు.

తనకు విజయవాడ అభివృద్ధి ముఖ్యమని కేశినేని నాని తెలిపారు. విజయవాడ పట్ల చంద్రబాబుకు చిత్తశుద్ధి లేదన్నారు. అందుకే 10 కోట్లు మాత్రమే (మిగతా 2లో)

ఏపీపీఎస్సీ గ్రూప్-2 దరఖాస్తు గడువు పెంపు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గ్రూప్-2 సర్వీస్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి ఆన్‌లైన్ అప్లికేషన్ గడువు తేదీని పొడిగించినట్లు ఏపీపీఎస్సీ ఓ ప్రకటనలో తెలియజేసింది. గతంలో విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం దరఖాస్తు గడువు ఈ రోజుతో (జనవరి 10) ముగియనుంది. అయితే తాజా ప్రకటనతో దరఖాస్తు గడువు జనవరి 17వ తేదీ అర్ధరాత్రి 11.59 గంటల వరకు పొడిగించింది. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని అభ్యర్థులు ముగింపు గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ఏపీపీఎస్సీ వెల్లడించింది. ఈ నోటిఫికేషన్ కింద వివిధ ప్రభుత్వ శాఖల్లో 897 గ్రూప్ 2 పోస్టులను భర్తీ చేయనున్న సంగతి తెలిసిందే.

కాగా ఏపీపీఎస్సీ జారీచేసిన గ్రూప్-1, 2 నోటిఫికేషన్‌లు విడుదల చేసిన సంగతి తెలిసిందే. వీటిల్లో గ్రూప్ 2 పోస్టులకు డిసెంబర్ 21 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. జనవరి 10వ తేదీతో తుది గడువు ముగియనుంది. అయితే దరఖాస్తుదారులకు సర్వర్ పరంగా సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సార్లు వెబ్‌సైట్ అసలు తెరుచుకోవడం లేదని ఫిర్యాదు చేస్తున్నారు. మరికొన్ని సార్లు అడిగిన వివరాలను ఒక్కొక్కటిగా నమోదు చేసిన తర్వాత.. పేమెంట్ విషయంలో ఎర్రర్ మెసేజ్ వస్తోందని అంటున్నారు. దీంతో ఎవరాల నమోదు ప్రక్రియ మళ్లీ మొదటికొస్తోందని వాపోతున్నారు. ఏకకాలంలో అధిక మంది అభ్యర్థులు దరఖాస్తు చేయడానికి ప్రయత్నిస్తుండడంతో సర్వర్ జామ్ అవుతోంది. దీంతో గ్రూప్-2 దరఖాస్తుల స్వీకరణకు సాంకేతిక సమస్యలు తలెత్తిన నేపథ్యంలో వారు ఏపీపీఎస్సీకి విజ్ఞప్తులు చేశారు. దీనిపై స్పందించిన కమిషన్ తాజాగా దరఖాస్తు గడువును జనవరి 17వ తేదీ అర్ధరాత్రి వరకూ పొడిగిస్తూ ప్రకటన వెలువరించింది.

ఆంధ్రప్రదేశ్ ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు అపరాధ రుసుముతో ఫీజు చెల్లించేందుకు బుధవారంతో (జనవరి 10) గడువు ముగిసింది. తాజాగా ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లింపులకు జనవరి 10వ తేదీ వరకు గడువు పొడిగిస్తూ ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యదర్శి సౌరభ్‌గౌర్ ప్రకటన వెలువరించిన సంగతి (మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

చంద్రబాబుకు భారీ ఊరట

జరిగాయంటూ చంద్రబాబుపై ఆంధ్రా క్రైమ్ ఇన్వెస్టిమెంట్ డిపార్ట్మెంట్ కేసులు నమోదు చేసింది. ఏటిపై ముందస్తు బెయిల్ కోరుతూ బాబు తరపున ఆయన లాయర్లు 3 వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. ఇప్పటికే వాదనలు ముగిసిన నేపథ్యంలో న్యాయమూర్తి జస్టిస్ టి. మల్లికార్జునరావు నేడు ఉత్తర్వులు జారీ చేశారు. లిక్కర్ కేసులో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, రిటైర్డ్ IAS శ్రీనరేశ్‌కూ ముందస్తు బెయిల్ మంజూరైంది.

ఏపీకి మళ్లీ వర్షాలు.. ముమ్మరంగా

కురిసిన వర్షాలకు.. తిరుపతి జిల్లాలోని వేంకటగిరిలో అత్యధికంగా 24.6 మిల్లీమీటర్లు.. అత్యల్పంగా రాయచోటిలో 10 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. మరోవైపు ఏపీలోని ఏజెన్సీ ప్రాంతాల్లో చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో.. ఏజెన్సీ గ్రామాల్లోని ప్రజలు చలితో గజగజా వణికిపోతున్నారు. దట్టమైన పొగమంచు కారణంగా వాహనాల రాకపోకలకూ అంతరాయం ఏర్పడింది.

వైసీపీకి మరో షాక్

సమర్పిస్తానని వెల్లడించారు.

వైసీపీలో చేపట్టిన ఇన్ ఛార్జ్ ల మార్పుల్లో భాగంగా కర్నూలు జిల్లా ఆలూరు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి గుమ్మనూరు జయరాంను ఈసారి ఎంపీగా పంపాలని సీఎం జగన్ నిర్ణయించారు. దీంతో సిట్టింగ్ ఎంపీగా ఉన్న డాక్టర్ సంజీవ్ కుమార్ కు మొండిచేయి తప్పదని తేలిపోయింది. దీనిపై సీఎం జగన్ ను కలిసి విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోవడంతో సంజీవ్ కుమార్ ఎంపీ పదవితో పాటు పార్టీకి రాజీనామా చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

వాస్తవానికి కర్నూలు జిల్లాలో చేపడుతున్న మార్పుల్లో మంత్రి గుమ్మనూరు జయరాంకు కూడా ఈసారి టికెట్ కష్టంగా మారింది. అయితే కర్నాటకలో మంత్రిగా ఉన్న నాగేంద్రకు సోదరుడైన జయరాం అక్కడి నుంచి లాబీయింగ్ చేయించుకుని ఎంపీగా సీటు ఖరారు చేసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో నాగేంద్రకు బద్ధశత్రువైన బీజేపీ మాజీ మంత్రి శ్రీరాములు ఈసారి జయరాంకు ఎంపీ టికెట్ దక్కకుండా పట్టుబట్టినట్లు కూడా వెలుస్తోంది. ఈ పోరులో సీఎం జగన్ జయరాంకు ఎంపీగా సీటు ఖరారు చేశారు. దీంతో సంజీవ్ కుమార్ కు అవకాశం లేకుండాపోయింది.

వైసీపీ గూటికి కేశినేని

ఇచ్చారన్నారు. విజయవాడ రియాల్టీ అని, అమరావతి డ్రీమ్ సిటీ అని కేశినేని వెల్లడించారు. జగన్ మోహన్ రెడ్డిని టికెట్ అడగడం లేదని, ఆయన ఏ బాధ్యత అప్పగిస్తే ఆ పనిచేస్తానన్నారు. టీడీపీ-జనసేనకు రాష్ట్రంలో 40 సీట్లకు మించి రావన్నారు.

మరోవైపు లోకేష్ పాదయాత్ర చేయడానికి ఏం హక్కు ఉందని కేశినేని ప్రశ్నించారు. నువ్వు అజ్ఞాత ఓడిపోయిన ఎమ్మెల్యేవని,నేను నీ ముందు వచ్చి జ హుజూర్ అనాలా అని లోకేష్ ను ప్రశ్నించారు. నీకు ఏమి సైట్ ఉందని సీనియర్ నేతలను శాసిస్తున్నావని అడిగారు. నువ్వు ఏమి త్యాగాలు చేశావని నిలదీశారు. తండ్రి, తాతల వారసత్వం, పార్టీ అండగా ఉన్నా ఎమ్మెల్యేగా గెలవలేదని లోకేష్ పై విమర్శలు గుప్పించారు.

ఏపీపీఎస్సీ గ్రూప్-2 దరఖాస్తు గడువు పెంపు

తెలిసిందే. రూ.2,500 అపరాధ రుసుముతో ప్రథమ, ద్వితీయ సంవత్సరాల రెగ్యులర్, ప్రైవేటు అభ్యర్థులు ఈ రోజు ముగింపు సమయంలోపు పరీక్షఫీజు చెల్లించేందుకు అవకాశం ఉంది.

ఎన్నికల వేళ సీఎం జగన్ సంచలన నిర్ణయం

ఏపీలో ఎన్నికల రాజకీయం హీటెక్కుతోంది. సీఎం జగన్ తన పార్టీ అభ్యర్థుల ఖరారు ప్రక్రియ వేగవంతం చేసారు. పలు నియోజకవర్గాల్లో ఇంఛార్జ్ లను మారుస్తున్నారు. గెలుపే ప్రామాణికంగా సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యత ఇస్తూ అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. ప్రతిపక్షాలు పొత్తు ఖరారైనా ఎన్నికల కసరత్తు ప్రారంభించ లేదు. సీఎం జగన్ ఇక పార్టీ కేడర్ తో వరుస సమావేశాలకు నిర్ణయించారు. అదే విధంగా ఇక ప్రజల్లోనే ఉండాలని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు తెలుస్తోంది.

సీఎం జగన్ కొత్త వ్యూహాలు : ముఖ్యమంత్రి జగన్ అభ్యర్థుల ఎంపిక తుది కసరత్తు చేస్తున్నారు. ఒకటి రెండు రోజుల్లోనే ఈ ప్రక్రియ పూర్తి చేయనున్నారు. ఇక, ఈ నెల మూడో వారం నుంచి జిల్లాల పర్యటనలు ప్రారంభించాలని భావిస్తున్నారు. ప్రతి పార్లమెంట్ పరిధిలో పార్టీ కేడర్ తో స్వయంగా జగన్ సమావేశాలు నిర్వహించనున్నారు. అయిదేళ్ల కాలంలో ప్రభుత్వం ఏరకంగా పాలన చేసింది..పార్టీలో నిర్ణయాలు..ఎన్నికల కార్యాచరణ గురించి ముఖ్యమంత్రి పార్టీ కేడర్ కు వివరించనున్నారు. ఉత్తరాంధ్ర నుంచి ముఖ్యమంత్రి జగన్ ఈ సమావేశాలు ప్రారంభించనున్నారు. కేడర్ ను ఎన్నికలకు సమాయత్తం చేయటంతో పాటుగా పార్టీ పరంగా అందరినీ ఐక్యంగా పని చేసేలా సీఎం దిశా నిర్దేశం చేయనున్నారు.

సాంబశివరావుకు జర్నలిజంలో డాక్టరేట్ ప్రధానం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వ విద్యాలయం జర్నలిజం విభాగ పరిశోధక విద్యార్థి కె.సాంబశివరావుకు ఏయూ జర్నలిజం విభాగం నుంచి డాక్టరేట్ లభించింది. విభాగ ఆచార్యులు చల్లా రామకృష్ణ పర్యవేక్షణలో 'పాపులర్ తెలుగు రేడియో డ్రామాస్- ఎన్ ఎనలిటికల్ స్టడీ' అనే అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ ఇంచార్జి వీసీ ఆచార్య కె.నమత నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను సాంబశివరావు బుధవారం స్వీకరించారు.

అట్టహాసంగా ఉత్తరాంధ్ర ప్రజాపార్టీ కార్యాలయం ప్రారంభం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర రాష్ట్ర సాధన ద్వారానే ఉత్తరాంధ్ర అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు కర్రి అదిబాబు అన్నారు. బుధవారం స్థానిక రింగురోడ్డులో ఉత్తరాంధ్ర ప్రజాపార్టీ కార్యాలయం అట్టహాసంగా ప్రారంభమైంది. కార్యాలయాన్ని కర్రి అదిబాబు, ఆల్ ఇండియా బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు విల్లూరి పైదారావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అదిబాబు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర రాష్ట్ర సాధనే ధ్యేయంగా పార్టీని స్థాపించడం జరిగిందని, గత పాలకులు ఉత్తరాంధ్రకు తీరని అన్యాయం చేశారని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు న్యాయం జరగాలంటే ఉత్తరాంధ్ర రాష్ట్రం ఏర్పాటు కావాలని అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి జరగాలంటే సీమాంధ్ర రాజకీయ నాయకులకుటుంబ రాజకీయాలకు ఇకనుండి ఉత్తరాంధ్ర వేదిక కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజల మీద ఉందన్నారు. విశ్రాంత ఐ ఆర్ ఎస్ ఆర్ ఎస్ అధికారి వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్ట రామారావు మాట్లాడుతూ ఉత్తరాంధ్రకు నీరు నిధులు నియమాకాలు సాధించు కోవాలంటే నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే ఉత్తరాంధ్ర ప్రజాపార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టితో గెలిపించాలని అదిబాబు కోరారు. ఉత్తరాంధ్రలో గల ఎమ్మెల్యే ఎంపీ స్థానాలకు పోటీ చేస్తుంది అన్నారు. మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజా పార్టీలో మహిళలకు సీట్లు ఇవ్వడం ఎంతైనా అభినందనీయమన్నారు. విల్లూరి పైదారావు మాట్లాడుతూ గత 75 ఏళ్లుగా పాలకులు ఉత్తరాంధ్రను నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్రకు న్యాయం జరగాలంటే ఉత్తరాంధ్ర ప్రజాపార్టీలో మేధావులు, యువకులు, మహిళలు మద్దతు తెలియజేయాలన్నారు. విశ్రాంత ఆస్సిస్టెంట్ డైరెక్టర్ కొణతాల రమణజ్యోతావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజాపార్టీని స్థాపించడం ఉత్తరాంధ్ర అభివృద్ధికి మంచి పరిణామం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బొట్టా చిన్నయాదవ్, కూన రామారావు, అల్ల రామకృష్ణ, విజయలక్ష్మి, మెట్టా మాధవి, పార్టీ సలహాదారులు శ్రీరామచంద్రమూర్తి, కేశర్ అనిల్బాబు, గనగల ఆనంద్, ప్రముఖ సినీ దర్శకులు గూన అప్పారావు, దువ్వాడ లోకేశ్వరరావు, మమత, లలిత, శ్రీరంగారావు పాల్గొన్నారు.

9వ తేదీ వరకు సామాజిక సమతా సంకల్ప మహోత్సవాలు

విజయనగరం: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ 125 అడుగుల మహా విగ్రహాన్ని ఈనెల 19న విజయవాడలో ఆవిష్కరిస్తున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఈనెల 9 నుంచి 19వ తేదీ వరకు జిల్లాలో సామాజిక సమతా సంకల్ప మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ వెల్లడించారు. దీనిలో భాగంగా సామాజిక సాధికారత కోసం కృషిచేసిన మహనీయుడు డా.అంబేద్కర్ జీవిత విశేషాలను అన్ని వర్గాల ప్రజలకు తెలియజెప్పేలా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో ఈనెల 12న మధ్యాహ్నం 3 గంటల నుంచి అంబేద్కర్ జీవిత చరిత్రపై ఫోటో ఎగ్జిబిషన్, కవి సమ్మేళనం, వివిధ దళిత సంఘాలతో చర్చా గోష్ఠి, సాంస్కృతిక కార్యక్రమాలు, జీవిత చరిత్రపై లఘుచిత్రం ప్రదర్శన వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. విగ్రహావిష్కరణ జరిగే జనవరి 19న జిల్లా కేంద్రంలో మానవహారం, రక్తదాన శిబిరం వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని జె.సి. బుధవారం తన ఛాంబరులో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధికారులను ఆదేశించారు.

సమావేశంలో డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్టు డైరక్టర్ కళ్యాణ చక్రవర్తి, జిల్లాపరిషత్ సి.ఇ.ఓ. రాజ్‌కుమార్, మెప్మా పి.డి. సుధాకర్, గ్రామ వార్డు సచివాలయాల అధికారి నిర్మలాదేవి, డి.ఇ.ఓ. లింగేశ్వరరెడ్డి, సాంఘిక సంక్షేమ అధికారి రామానందం, డి.సి.ఓ. శ్రీధర్ రాజా, సంగీత కళాశాల ప్రిన్సిపాల్ కె.ఎ.వి.ఎల్.ఎన్.శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ఏయూలో వెస్టన్ ఆస్ట్రేలియన్ కార్నర్ సాఫ్ట్‌లాంచ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయంలో వెస్ట్రన్ ఆస్ట్రేలియన్ కార్నర్ సాఫ్ట్‌లాంచ్ కార్యక్రమం బుధవారం ఉదయం నిర్వహించారు. ఏయూ ఇంచార్జి వీసీ ఆచార్య కె.నమత, యూనివర్సిటీ ఆఫ్ వెస్టన్ ఆస్ట్రేలియా ప్రో చాన్సలర్ జెన్నిఫర్ హెూవెల్‌లు పాల్గొని దీనిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏయూ ఇంచార్జి వీసీ ఆచార్య కె.నమత మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయం అనుభవజ్ఞులైన బోధన సిబ్బంది, ప్రయోగశాలలు, గ్రంథాలయం వంటి వనరులను కలిగి ఉందని వివరించారు. ఏయూలో 1084 మంది 58 దేశాలకు చెందిన విదేశీ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యశిస్తున్నారన్నారు. వీరికి అవసరమైన హాస్టల్స్, వనతులను ఏయూ కల్పించిందన్నారు. సుందర నగరం విశాఖ పర్యాటకులకు స్వర్గధామంగా ఉంటుందన్నారు. ఇక్కడి ప్రకృతి రమణీయత విదేశీయుల సైతం వీక్షించడానికి ఆసక్తి చూపుతారన్నారు.

ఆస్ట్రేలియా వర్సిటీ ప్రో చాన్సలర్ జెన్నిఫర్ హెూవెల్ మాట్లాడుతూ విభిన్న రంగాలలో ఏయూతో కలసి పనిచేస్తామన్నారు. రెండు వర్సిటీలో పరస్పర సహకారంతో ముందకు సాగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

ఏయూలో నిర్వహిస్తున్న కోర్సులు, వనతులు, విదేశీ విశ్వవిద్యాలయాలతో అవగాహన ఒప్పందాలు తదితర అంశాలపై ఓఎస్‌డి ఆచార్య వి.కృష్ణమోహన్ వివరించారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్సు స్టీఫెన్ ఏయూలో ఇప్పటికే సమర్థవంతంగా నిర్వహిస్తున్న అమెరికన్ కార్నర్ పనితీరు. నిర్వహించిన కార్యక్రమాలు వివరించారు.

ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రా రెడ్డి వర్చువల్ విధానంలో పాల్గొని రెండు విశ్వవిద్యాలయాల ప్రతినిధులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో గవర్నమెంట్ ఆఫ్ వెస్ట్రన్ ఆస్ట్రేలియా ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ట్రేడ్ కమిషనర్(ఇండియా-గల్ఫ్) నసీద్ చౌధురి, ఇన్వెస్ట్ అండ్ ట్రేడ్ వెస్ట్రన్ ఆస్ట్రేలియా ఎడ్యుకేషన్ బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ అంటోని జోసెఫ్, ఏయూ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎన్.కె భట్టి, వి.విజయలక్ష్మి, వై.రాజేంద్ర ప్రసాద్, ఏ.నరసింహా రావు, జ.శశిభూషణ రావు, ఆచార్య టి.శోభక్రి, గ్రంథాలయాధికారి ఆచార్య పి.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రా పాలిటిక్స్‌లో ఓట్లు, సీట్ల పంచాయితీ

ఏపీలో ఓట్ల పంచాయితీ పీక్స్‌కు చేరింది. ఏపీకి వచ్చిన సీఈసీ బృందానికి పరస్పరం ఫిర్యాదు చేశాయి టీడీపీ, వైసీపీ. చరిత్రలో ఎక్కడా జరగని అక్రమాలు ఏపీలో జరుగుతున్నాయని చంద్రబాబు ఆరోపించారు. అటు వైసీపీ ఓటర్లను, సానుభూతిపరులను టీడీపీ టార్గెట్ చేసిందని వైసీపీ అంటోంది. ఏపీలో ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ అధికార విపక్షాల మధ్య పొలిటికల్ వార్ ముదురుతోంది. తాజాగా ఇందుకు బోగస్ ఓట్ల వ్యవహారంపై విపక్ష టీడీపీ, జనసేన కూటమి, అధికార వైసీపీ పరస్పరం ఫిర్యాదు చేసుకున్నాయి. రాష్ట్ర పర్యటనకు వచ్చిన సీఈసీ బృందాన్ని కలిసిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్.. చరిత్రలో ఎక్కడా జరగని అక్రమాలు ఏపీలో జరుగుతున్నాయని ఆరోపించారు. సచివాలయ వాలంటీర్స్ తో ఎన్నికలు నడపాలని వైసీపీ మాస్తోందని ఆరోపించారు. తాము ఇచ్చిన ఫిర్యాదులపై కొన్ని చర్యలు తీసుకున్నామని ఎన్నికల సంఘం చెప్పిందని చంద్రబాబు అన్నారు. దొంగ ఓట్లపై చర్యలు తీసుకోవాలని సీఈసీకి ఫిర్యాదు చేసినట్టు పవన్ కళ్యాణ్ తెలిపారు.

సీఈసీ బృందాన్ని కలిసిన వైసీపీ ఎంపీలు.. మొత్తం ఆరు అంశాలపై ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. టీడీపీ ఇల్లీగల్ ఓటర్ ప్రొఫైల్ తయారు చేస్తోందని ఆరోపించారు. కోనేరు సురేష్ అనే వ్యక్తికి రాష్ట్రవ్యాప్తంగా బోగస్ ఓట్లు ఉన్నాయని ఎలా తెలుసని ప్రశ్నించింది. వైసీపీ ఓటర్లను, సానుభూతిపరులను టీడీపీ టార్గెట్ చేసిందన్నారు. తెలంగాణలో ఓట్లు ఉన్న కొందరిని ఏపీలో కూడా ఓట్లు ఉన్నాయని.. ఆంధ్ర, తెలంగాణలో ఒకే రోజు ఎన్నికలు నిర్వహించాలని సీఈసీని కోరినట్టు విజయసాయిరెడ్డి తెలిపారు.

టీడీపీ, వైసీపీ లేవనెత్తిన అంశాలను సీఈసీ రాజీవ్ కుమార్ ప్రస్తావించారు. కొన్ని పార్టీలు బోగస్ ఓట్ల అంశాన్ని లేవనెత్తాయని.. వాళ్ల అభ్యంతరాలను తప్పకుండా పరిశీలిస్తామని చెప్పారు. బోగస్ ఓట్లు నమోదు చేసే వాళ్లపై కఠినచర్యలు తీసుకుంటామని అన్నారు. ఈనెల 22వ తేదీన ఓటరు తుదిజాబితా విడుదల చేస్తామని అన్నారు.

మొత్తానికి ఓట్ల వ్యవహారంపై టీడీపీ, వైసీపీ భిన్నమైన ఫిర్యాదులు చేయడంతో.. ఓటరు జాబితా విడుదలతో ఈ పంచాయితీకి పడుతుందా ? అన్నది ఆసక్తికరంగా మారింది.

పంచాంగం

గురువారం 11-01-2024
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత ఋతువు
మార్గశిర మాసం

తిథి : బ. అమావాస్య రా. 06.18
నక్షత్రం : పూర్వాషాఢ రా. 06.53
వర్జ్యం : రా. 02.34 ల 04.05

మాయదారి కందిరీగ..

సెలవుల్లో ఇంటికి వెళ్లిన ఎయిర్ ఫోర్స్ అధికారి మృతి!

ముజఫర్‌పూర్: బీహార్‌లోని ముజఫర్‌పూర్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. బంబుల్ (పూల మొక్కలపై ఉండే ఒకరకమైన కందిరీగ) కాటుకు గురై మైనాక్ దళ్ అధికారి మరణించారు. ఎయిర్ ఫోర్స్ అధికారి రంజిత్ కుమార్ చండీగఢ్‌లోని ఎయిర్‌ఫోర్స్‌లో మాస్టర్ వారెంట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. రెండు రోజుల క్రితమే సెలవుపై ఇంటికి వచ్చారు. అహియాపూర్‌లోని ద్రోన్‌పూర్‌లోని తన పూర్వీకుల ఇంటికి వెళ్లిన అతను.. అనూహ్యంగా కందిరీగ కాటుతో మృతి చెందారు. దీంతో ఆయన కుటుంబ సభ్యుల్లో రోదనలు మిన్నంటాయి. ఎయిర్ ఫోర్స్ అధికారి రంజిత్ కుమార్ డ్రోన్‌పూర్ తమ గ్రామంలోని ఇంటి బయట కూర్చుని ఉన్నాడు. అదే సమయంలో ఆయన మనవడు ఇంటి బయట ఆడుకుంటున్నాడు. ఇంతలో అకస్మాత్తుగా కందిరీగల గుంపు వారిపై దాడి చేసింది. ఈ ఘటనలో ఆయన మనవడిని ఎలాగోలా కాపాడి ఇంట్లోకి తీసుకెళ్లారు. అయితే రంజిత్ కుమార్ మాత్రం వాటి దాడి నుంచి తప్పించుకోలేకపోయారు. అకస్మాత్తుగా బంబుల్బీ కందిరీగల సమూహం అతని శరీరాన్ని చుట్టుముట్టింది. బంబుల్బీ కందిరీగలు ఆయన ముఖం, చేతులు, కాళ్లు ఇతర బహిర్గత భాగాలపై విపరీతంగా దాడి చేసి, గాయపరిచాయి. దీంతో ఆయన అక్కడికక్కడే స్పృహతప్పి పడిపోయారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం శ్రీకృష్ణా మెడికల్ ఆస్పత్రికి తరలించారు.

అక్కడి వైద్యులు పరీక్షించి, ఆయన అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ విషయమై ఎస్‌కేఎంసీహెచ్ ఓపీ ఇన్‌చార్జి అదిత్యకుమార్‌కు సమాచారం అందించగా.. పోలీసులు మృతదేహాన్ని అదుపులోకి తీసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఎస్‌కేఎంసీహెచ్‌కు తరలించారు. పోస్టుమార్టం అనంతరం పోలీసులు మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు. బంబుల్‌బీల గుంపు దాడి ఘటనతో చుట్టుపక్కల వారు భయాందోళనకు గురయ్యారు. ఎయిర్‌ఫోర్స్‌లో ఆఫీసర్ రంజిత్ కుమార్ బంబుల్బీ కందిరీగల దాడిలో మృతి చెందిన తర్వాత.. ఆ గ్రామంలో భయానక వాతావరణం చోటు చేసుకుంది. భయంతో స్థానికులు ఇళ్ల నుంచి బయటకు రావడం మానేశారు. పనుల నిమిత్తం బయటకు వెళ్లాలంటేనే భయంతో గజగజలాడిపోతున్నారు.

వాహనదారులకు గుడ్ న్యూస్- జనవరి 31వరకూ గడువు పొడిగింపు

తెలంగాణలో పెండింగ్ ట్రాఫిక్ చలాన్లను రాయితీతో చెల్లించేందుకు ప్రభుత్వం ఇచ్చిన ఆఫర్ ఇవాళ్టితో ముగిసింది. దీనికి వాహనదారుల నుంచి అనూహ్య స్పందన లభించింది. అయితే సర్వర్ సమస్యల కారణంగా ఆన్ లైన్లో ఎక్కువ మంది ఈ అవకాశం వినియోగించుకోలేకపోయామంటూ ఫిర్యాదులు చేశారు. దీంతో వీరంతా చెల్లింపు కేంద్రాలకు కన్నా కట్టారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ట్రాఫిక్ చలాన్ల చెల్లింపు గడువును ఈ నెలాఖరు వరకూ పెంచింది.

ప్రభుత్వ లెక్కల ప్రకారం తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 3.59 కోట్ల చలానాలు పెండింగ్ లో ఉన్నాయి. వీటిలో ప్రభుత్వం డిసెంబర్ 25 వరకూ విధించిన చలానాలపై భారీగా రాయితీ ప్రకటించింది. బైక్ లు, ఆటోలకు 80 శాతం, ఆర్టీసీ బస్సులకు 90 శాతం, ఇతర వాహనాలు అన్నింటికీ 60 శాతం రాయితీతో చలానాలు చెల్లించేలా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో వాహనదారుల నుంచి భారీ స్పందన వచ్చింది.

తెలంగాణలో పెండింగ్ లో ఉన్న 3.59 కోట్ల చలాన్లో ప్రభుత్వం ఇచ్చిన ఆఫర్ ను వాడుకుని ఇవాళ్టి వరకూ 1.05 కోట్ల చలానాలను వాహనదారులు చెల్లించేశారు. దీంతో ప్రభుత్వానికి రూ.107 కోట్ల ఆదాయం వచ్చింది. అయితే చాలా చోట్ల సర్వర్ పనిచేయడం లేదనే ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఆన్ లైన్లో చెల్లింపులు చేయడం అసాధ్యంగా మారింది. ఈ నేపథ్యంలో వాహనదారులు చలాన్ల చెల్లింపు కేంద్రాల వద్ద బారులు తీరారు. గడువు పొడిగించాలని ప్రభుత్వానికి వినతులు చేశారు.

ఈ నేపథ్యంలో ప్రభుత్వం జనవరి 31 వరకూ డిస్కౌంట్ తో చలానాలు చెల్లించేందుకు వాహనదారులకు మరో అవకాశం ఇచ్చింది.

విశాఖ సమాచారమ్
గురువారం 11-01-2024

రామనామ మహిమ

ఒక భజన బృందం వీధిలో రామనామ సంకీర్తనం చేసుకుంటూ పోతోంది. అయితే కొందరు ఆ రామనామ స్మరణను ఆగి వింటున్నారు. పోతున్నారు. ఒకతను మాత్రం దానిని అపహాస్యం చేశాడు. అది గుర్తించిన ఒక జ్ఞాని అతనికి రామనామాన్ని ఉపదేశించి, 'దీన్నెప్పుడూ ప్రతిఫలం కోసం ఇచ్చుకోకు. నీకు వీలున్నప్పుడల్లా చెప్పుకో' అన్నాడు. సరేనన్నాడతను. కాలక్రమంలో అతను చనిపోయాడు. యమదూతలు అతని ఆత్మను తీసుకుపోయి యమధర్మరాజు పద్ద నిలబెట్టారు. యమధర్మరాజు అతని పాపపుణ్యాల లెక్కలను పరిశీలించి, 'ఓమారు రామ నామాన్ని ఉచ్చరించావు. అందుకు నీకు ఏం కావాలో అడుగు?' అన్నాడు. అయితే అతనికి జ్ఞాని చెప్పిన 'ప్రతిఫలం కోసం ఇచ్చుకోకు' అన్నమాట గుర్తుకు వచ్చింది. కనుక అతను యమధర్మరాజుతో 'మీరు ఏమి ఇవ్వదలచుకున్నారో అది మీరే ఇవ్వండి. నేనుగా ఏదీ అడగను' అన్నాడు.. అతని మాటలకు యమధర్మరాజు విస్తుపోయాడు. రామనామానికి తాను ఎలా వెల కట్టగలననిఅనుకున్నాడు.

ఎందుకైనా మంచిది ఈ విషయమై ఇంద్రుడిని కలిసి ఆయననే ఓ నిర్ణయం తీసుకోమంటే సరి పోతుందనుకున్నాడు. అతనితోపాటు యమధర్మరాజు ఇంద్రుడి వద్దకు బయలుదేరబోయాడు. అయితే అతను ఓ షరతు విధించాడు. 'నేను మీతో రావాలంటే నన్ను పల్లకీలో తీసుకుపోవాలి. పైగా ఆ పల్లకీని మోసేవారిలో మీరొకరై ఉండాలి' అన్నాడు. ఇందుకు సమ్మతమైతే వస్తానన్నాడు. ఇతను నన్నూ ఓ బోయిగా చూడాలనుకుంటున్నాడంటే రామనామ మహిమ ఘనంగానే ఉందన్న మాట అని అనుకున్నాడు యమధర్మరాజు, అందుకే అతను ఇలా షరతు విధిస్తున్నాడని భావించాడు. అందుకు సమ్మతించాడు. పల్లకీ మోసే బోయిలలో యమధర్మరాజు ఒకడయ్యాడు. ఇంద్రుడి వద్దకు చేరుకున్నారు.

యమధర్మరాజు తన రాక కారణం చెప్పాడు. అయితే ఇంద్రుడు రామనామ మహిమకు నేను వెలకట్ట లేనన్నాడు.

మనమందరం కలిసి బ్రహ్మ దగ్గరకు పోదామన్నాడు. యమధర్మరాజుతోపాటు ఇం ద్రుడు కూడా పల్లకీ మోస్తేనే తాను బ్రహ్మ వద్దకు వస్తానన్నాడతను. చేసేది లేక ఇంద్రుడు కూడా అందుకు సమ్మతించాడు. అందరూ కలిసి బ్రహ్మ వద్దకు వెళ్ళారు. అయితే బ్రహ్మ కూడా తాను రామనామ మహిమకు వెలకట్టలేనని, వైకుంఠం వెళ్ళి విష్ణుమూర్తిని అడుగుదామనీ అన్నాడు. యమధర్మ రాజు. ఇంద్రుడితోపాటు బ్రహ్మ కూడా పల్లకీ మోసే బోయీ లలో ఒకడయ్యాడు. అందరూ కలిసి వైకుంఠం వెళ్ళారు. విష్ణువుతో తామెందుకు వచ్చామో చెప్పారు. 'ఇతను ఒక్కసారి రామనామాన్ని ఉచ్చరిం చాడు. అందువల్ల అతనికి ఏ పుణ్యం దక్కుతుందో మీరే చెప్పాలన్నారు యమ ధర్మరాజాదులు. 'ఈ జీవిని మీరందరూ కలిసి పల్లకీలో కూర్చోపెట్టి మోసుకుపచ్చారు కదా. దీని నుంచే మీకు రామనామ మహిమ అర్థం కాలేదా?' అని ప్రశ్నిస్తూ ఆ ఆత్మను తనలో కలుపుకొన్నాడు విష్ణుమూర్తి.

రైళ్ల యొక్క చిన్న మరుగుదొడ్డి మరియు ఆరిజినేషన్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వాల్టెయిర్ డివిజన్‌లోని KK లైన్‌లోని దంతేవాడ-కమ్మూర్ సెక్షన్‌లో పరిమిత ఎత్తు సబ్‌వేలను చొప్పించడం కోసం భద్రతకు సంబంధించిన పనుల కారణంగా ఈ క్రింది రైళ్లు షార్ట్ టెర్మినేటెడ్ మరియు షార్ట్ ఆరిజినేటెడ్‌గా ఉంటాయి.

1. 10.01.2024 & 11.01.2024 తేదీలలో విశాఖపట్నం నుండి బయలుదేరే 18514 విశాఖపట్నం-కిరండూల్ నైట్ ఎక్స్‌ప్రెస్ రైలు జగదల్‌పూర్‌లో షార్ట్ టర్మినేట్ చేయబడుతుంది.
2. తిరుగు దిశలో రైలు నెం. 18513 కిరండూల్-విశాఖపట్నం నైట్ ఎక్స్‌ప్రెస్ రైలు కిరండూల్‌కు బదులుగా 11.01.2024 & 12.01.2024 తేదీలలో జగదల్‌పూర్ నుండి విశాఖపట్నం వరకు బయలుదేరుతుంది.
3. రైలు నెం. 08551 విశాఖపట్నం-కిరండూల్ రైలు 10.01.2024 & 11.01.2024 తేదీలలో విశాఖపట్నం నుండి బయలుదేరుతుంది, జగదల్‌పూర్‌లో స్వల్పంగా ముగించబడుతుంది
4. తిరుగు దిశలో రైలు నెం. 08552 కిరండూల్-విశాఖపట్నం రైలు కిరండూల్‌కు బదులుగా 11.01.2024 %ద% 12.01.2024 తేదీలలో జగదల్‌పూర్ నుండి విశాఖపట్నం వరకు బయలుదేరుతుంది.

ప్రజలు మార్పులను గమనించి తదనుగుణంగా వ్యవహరించాలని అభ్యర్థించారు.

వాసుదేవ రావు కుటుంబానికి అండగా ఉంటాం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలోని సమగ్ర శిక్ష ఉద్యోగుల కనీస, న్యాయపరమైన సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో చేపట్టిన నిరసన శిబిరంలో అనారోగ్యం పాలై 15 రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన డేటా ఎంట్రీ ఆపరేటర్ జె. వాసుదేవరావు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని టి ఎన్ టి యూ సి కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు పేర్కొన్నారు. మునగపాక లోని వాసుదేవ రావు నివాసానికి బుధవారం ఆయన వచ్చారు. భార్య, తల్లి, కుమార్తె తదితర కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు. రాష్ట్రంలోని అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల సమస్యలన్నీ ముఖ్యమంత్రి అయిన వెంటనే చంద్రబాబు నాయుడు పరిష్కరిస్తారని ఆయన భరోసా ఇచ్చారు. వాసుదేవరావు కుటుంబానికి ప్రభుత్వం, అధికారులు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. ఉద్యోగులు,

ఉపాధ్యాయులు, కార్మికులు, అంగన్వాడీ సిబ్బంది అంటే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చులకన, నిర్లక్ష్యంగా ఉందన్నారు. అంగన్వాడీ సిబ్బంది లక్షమందేగా ఉన్నారు ? ఏం చేస్తారని ఇటీవల ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి నిర్లక్ష్యంగా మాట్లాడారన్నారు. లక్ష మంది 100 లక్షల కుటుంబాలను ప్రభావితం చేసే మిమ్మల్ని ఇంటికి పంపించగలరని ఆయన హెచ్చరించారు. సిబ్బంది సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తి గా విఫలం కావడంతో వారంతా నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వచ్చిందన్నారు. నిరసనలు ఆందోళన చేస్తున్న సిబ్బందితో సామరస్యంగా చర్చించి, సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రం లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఇక కొద్ది రోజులు మాత్రమే మిగిలి ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీలు ఘన విజయం సాధించనున్నాయన్నారు. మన రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి మనమంతా ఐక్యంగా తేదేపా, జనసేన కూటమిని ఎన్నుకోవాల్సిన బాధ్యతను గుర్తించాలని ఆయన కోరారు. టిడిపి నాయకుడు, విద్యార్థి, యువజన జేపీసీ రాష్ట్ర కన్వీనర్ అడారి కిషోర్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్త బస్సు యాత్రలో ఉన్న రఘురామ రాజు ను తెదేపా అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశించడంతో వాసుదేవరావు కుటుంబాన్ని పరామర్శించడానికి మునగపాక కు వచ్చామన్నారు. తమ న్యాయపరమైన సమస్యల సాధన కోసం సర్వ శిక్ష అభియాన్, అంగన్వాడీ, మున్సిపల్, పంచాయతీ కార్మికులు తదితరులు చేస్తున్న నిరసన కార్యక్రమాలపై కక్ష సాధింపులకు పోకుండా వారి సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేయాలని ఆయన కోరారు. తెదేపా రాష్ట్ర టీసీ సెల్ కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు ఆళ్ళ మహేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నాలుగున్నరేళ్లలో ప్రజలకందిన సంక్షేమ పథకాలను వివరించాలి

రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం నాడు ఎంపీపీ గొట్టెముక్కల శిరీష అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పలు శాఖలకు సంబంధించిన అంశాలపై చర్చ జరిగిన అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నాదని గ్రామ ప్రజా ప్రతినిధులంతా సమన్వయంగా పనిచేస్తే నియోజకవర్గ పరిధిలోని ఉన్న అన్ని మండలాల కన్నా రాంబిల్లి మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించవచ్చున్నారు.జెడ్పిటిసి దూళి నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముఖ్యంగా విద్య,వైద్య వ్యవసాలకి ప్రాధాన్యత ఇచ్చి అనేక విధాలుగా ప్రణాళికలను రూపొందిస్తున్నారని మండలంలో ప్రతీ విభాగానికి సంభందించిన అధికారులు బాధ్యతతో పని చేస్తూ మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం పలు సమస్యలపై గ్రామ సర్పంచ్లు, ఎంపిటిసి సభ్యులు చర్చలు జరిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కె. ఎస్.కొండలరావు, జెడ్పిటిసి నాగరాజు,వైస్ ఎంపిపి కసిరెడ్డి నర్సింహరావు, ఎంపీటీసీలు,సర్పంచ్ లు,మాజీ మండల కన్వీనర్ జ.శ్రీనుబాబు, వివిధ విభాగాల మండల,గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

రోడ్లపై భోగి మంటలు వేయరాదు : కమిషనర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ నగర ప్రజలు రానున్న భోగి పండుగ నాడు భోగి మంటలను రోడ్లపై వేసి రోడ్లను అశుభ్రపరుస్తూ మరమ్మతులకు గురి చేయరాదని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ నగర ప్రజలకు బుధవారం పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

ప్రతి సంవత్సరం నగర ప్రజలు భోగి పండుగను ఎంతో సంబరంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారన్నారు. విశాఖ నగరాన్ని పర్యావరణహితంగా, కాలుష్యరహితంగా జివిఎంసి తీర్చిదిద్దుతున్నందున, భోగి మంటలలో వాడి పారేసిన పాత టైర్లతో, కాలుష్యాన్ని విరజిమ్మే వస్తువులతో మంటలను వేయకుండా పర్యావరణహితంగా హరిత భోగిని జరుపుకోవాలని కమిషనర్ తెలిపారు. భోగిమంటలు రోడ్లపై వేయడం వలన రోడ్లపై ఉన్న తారు కరిగి రోడ్లు పాడవుతాయని, మంటలు వలన రోడ్ల పై గుంతలు ఏర్పడతాయని, ఖరాబు చెందిన రోడ్లను మరల కొత్తగా వేయుటకు జివిఎంసికి ఎంతో ఆర్థికపరమైన నష్టం వాటిల్లడమే కాకుండా నగర సుందరీకరణకు భంగం కలుగుతుందన్నారు. ఈ విషయమై నగర ప్రజలు భోగిమంటలను బహిరంగ ప్రదేశాలు, మైదానం, ఖాళీ స్థలాలలో వేసుకోవాలని కమిషనర్ సూచించారు. అందుకు భిన్నంగా అతిక్రమిస్తూ రోడ్లపై భోగిమంటలు వేసే వారిపై చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రోడ్లపై భోగిమంటలు వేయకుండా బహిరంగ ప్రదేశాలు, మైదానం, ఖాళీ స్థలాలలో భోగిమంటలు వేసుకునే విధంగా ప్రజలకు, కాలనీ వాసులకు సచివాలయ సిబ్బంది వారి పరిధిలోని అవగాహనను చేపట్టాలని కమిషనర్ తెలిపారు. వార్డు కార్పొరేటర్లు, స్వచ్ఛంద సంస్థలు, నివాసిత సంక్షేమ సంఘ సభ్యులు వారి పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పించి భోగిమంటలను రోడ్లపై వేయకుండా ఖాళీ స్థలాలలో వేసుకునే విధంగా అవగాహన కల్పించాలని కమిషనర్ ప్రకటన ద్వారా తెలియజేశారు.

అక్రమంగా మద్యం సీసాలు తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద బుధవారం నాడు అక్రమంగా మద్యం సీసాలు విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు గస్తీ నిర్వహించి,షేక్ అలిపాలెం గ్రామానికి చెందిన వ్యక్తి నుంచి 6 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు టౌన్ ఎస్సై కె.పాపినాయుడు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవ్వరైనా చట్ట వ్యతిరేకముగా మద్యం తరలించినా, అమ్మినా చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా

విజయనగరం: ఆడుదాం ఆంధ్రా పోటీలు జిల్లాలో ఉత్సాహభరిత వాతావరణంలో జరుగుతున్నాయి. యువత ఈ పోటీల్లో పెద్ద ఎత్తున పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇప్పటికే గ్రామ స్థాయి పోటీలు ముగియగా, బుధవారం నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. సచివాలయ స్థాయిలో గెలుపొందిన జట్లు మండల స్థాయి పోటీలకు ఎంపిక అయ్యాయి. తొలిరోజు పలుచోట్ల క్రికెట్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటెన్, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. జిల్లాలోని నాలుగు మున్సిపాల్టీలు, 27 మండలాల్లో ఈ పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి.

మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, అక్కడికి అన్ని గ్రామాల నుంచి జట్లను రప్పించి పోటీలను నిర్వహిస్తున్నారు. క్రీడా మైదానాలవద్ద త్రాగునీరు, వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. భోజన సదుపాయాన్ని కల్పించారు. మైదానాలవద్ద టెంటులను ఏర్పాటు చేశారు. క్రీడాపోటీల మస్కట్‌ను ప్రదర్శించారు. క్రీడా సామగ్రితో పాటు పాల్గొంటున్న క్రీడాకారులకు టీ షర్టులను కూడా ప్రభుత్వం అందజేసింది. మొదటి రోజు మండలాలు, మున్సిపాల్టీలు కలిపి 1273 పోటీలను నిర్వహించారు. వీటిలో కబడ్డీ క్రీడలో 238 పోటీలు, ఖోఖో 199, క్రికెట్ 182, వాలీబాల్ 343, బ్యాడ్మింటెన్ క్రీడలో 311 పోటీలు జరిగాయి. మండల స్థాయి పోటీల్లోని విజేతలు, నియోజక వర్గ స్థాయి పోటీల్లో తలపడతారు. పలుచోట్ల ప్రజాప్రతినిధులు పోటీలను ప్రారంభించగా, ఎంపీడీఓలు, మండల స్థాయి అధికారులు ఈ పోటీలను పర్యవేక్షించారు.

గుర్లలో పోటీలను ప్రారంభించిన జెడ్పి ఛైర్మన్

గుర్ల మండలంలో మండల స్థాయి పోటీలను జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ప్రారంభించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పి ఛైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. గ్రామీణ యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రభుత్వం ఈ పోటీలను నిర్వహిస్తోందని చెప్పారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొని, తమలోని క్రీడా నైపుణ్యానికి పదును పెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి శీర అప్పలనాయుడుతోపాటు బెల్లాన బంగారునాయుడు, పొట్నూరు నన్యానినాయుడు, కెవి సూర్య నారాయణరాజు తదితర ప్రముఖులతో పాటు మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మీ ఆరోగ్యాన్ని పటిష్టంగా ఉంచుకుంటూ.....
మరికొంతమందికి అవకాశం కల్పించండి.

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్
అలకనంద హెర్బల్స్ వారి విశిష్ట ఉత్పాదన
మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఏంపీ, బీఏంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి. స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179
Compli

5 నిమిషాల్లో గ్లోయింగ్ స్కిన్ పొందడానికి 'ఈ' ఫేషియల్ ప్యాక్ ...!

అందమైన మెరిసే చర్మం కావాలన్నదే అందరి కోరిక. నేడు చాలా మంది తమ ముఖాన్ని, చర్మాన్ని కాంతివంతంగా ఉంచుకోవడానికి అనేక మార్గాలను అనుసరిస్తున్నారు. మార్కెట్‌లో లభించే సరికొత్త క్రీములను ముఖానికి పూయడం, పార్లర్‌కు వెళ్లడం, ఎండకు భయపడి ఎయిర్‌కండీషనర్‌లో ఉండడం వంటి వాటి ప్రయత్నాలే ఉంటాయి.

నిజానికి పీటన్నింటిని పాటించడం వల్ల మనకు మెరిసే చర్మం లభించదు. మన చర్మం సహజసిద్ధంగా మెరిసిపోవాలంటే అతిగా చేయాల్సిన అవసరం లేదు. మీరు చేయాల్సిందల్లా మీ దినచర్యలో కొన్ని మార్పులు చేసుకోవడం.

బిజీ వర్క్ షెడ్యూల్ నుండి సౌమరితనం వరకు, మనలో చాలా మంది మన చర్మానికి మనం కోరుకునే దానికంటే తక్కువ సమయాన్ని కేటాయిస్తారు. అయితే ఈ 5 నిమిషాల ఫేషియల్‌లో సౌమరితనం ఉన్నవారు కూడా ఆరోగ్యకరమైన, మెరిసే చర్మాన్ని పొందవచ్చు. ఇక్కడ మీరు మెరిసే చర్మాన్ని పొందడానికి 5 నిమిషాల్లో వేసుకోగలిగే ఫేషియల్ ప్యాక్ గురించి తెలుసుకోవచ్చు.

అవసరమైనవి: మెరిసే చర్మం మంచి ఆరోగ్యానికి చిహ్నం. మరోవైపు, పొడి లేదా నిస్తేజమైన చర్మం మీ ఉత్తమమైన చర్మం కంటే తక్కువగా ఉంటుంది. మీ చర్మం మెరుస్తూ ఉండటానికి మీరు గంటల తరబడి పార్లర్‌లో గడపాల్సిన అవసరం లేదు బదులుగా, మీకు సరైన పదార్థాల అవసరం. అవి రోజ్ వాటర్, టొమాటో, అలోవెరా జెల్ మరియు ముల్తానీ మిట్టి.

క్లెన్సింగ్: ముందుగా మీ చర్మంలోని మురికి మరియు చనిపోయిన చర్మ కణాలను శుభ్రపరచడం ద్వారా ప్రారంభిద్దాం. తర్వాత, కొద్దిగా రోజ్ వాటర్ తీసుకుని, మీ చర్మాన్ని శుభ్రం చేయడానికి మీ ముఖమంతా అప్లై చేయండి. ఇది టోనర్‌గా పనిచేస్తుంది. మీ చర్మ రంధ్రాలను బిగించడంతో పాటు, రోజ్‌వాటర్‌లో యాంటీ ఆక్సిడెంట్ మరియు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. అవి చర్మానికి మేలు చేస్తాయి. అందువల్ల, ఇవి చర్మ సమస్యలను నివారిస్తాయి.

స్క్రబ్బింగ్: తరువాత, మీరు స్క్రబ్ చేయాలి. మీ ముఖాన్ని శుభ్రపరిచేటప్పుడు టొమాటో ఉపయోగించడానికి ఉత్తమమైన పదార్థం. టొమాటోలను సగానికి సగం పొడవుగా కట్ చేసి, వాటిని వృత్తాకార కదలికలలో చర్మంపై రుద్దండి. ఇది చర్మంపై డార్క్ స్పాట్‌లను తొలగించడంలో సహాయపడుతుంది. బ్లాక్‌హెడ్స్‌ను తొలగించడంలో కూడా ఇది మేలు చేస్తుంది. టొమాటోలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చర్మానికి ఎంతో మేలు చేస్తాయి.

మసాజ్: ఇప్పుడు మసాజ్ కోసం కలబంద రసాన్ని మీ అరచేతి వేసుకుని చర్మంపై కొన్ని నిమిషాలు రుద్దండి. కలబందలో మాయిశ్చరైజింగ్ గుణాలు ఉండటం వల్ల అవి మీ చర్మాన్ని కాంతివంతంగా మరియు మృదువుగా చేస్తాయి. కలబంద ప్రయోజనాలు మీకు మృదువైన చర్మాన్ని అందిస్తాయి మరియు వృద్ధాప్య సంకేతాల రూపాన్ని తగ్గిస్తాయి.

ముల్తానీ మట్టి: మీ 5-నిమిషాల ఫేషియల్ యొక్క చివరి దశ మీ ముఖానికి తక్కణ మెరుపు కోసం ఫేస్ ప్యాక్‌ని అప్లై చేయడం. తరువాత, ముల్తానీ మట్టిని నీరు, పాలు లేదా పెరుగుతో మిక్స్ చేసి మీ ముఖానికి ఒక నిమిషం పాటు అప్లై చేయండి. ముల్తానీ మట్టి మీకు స్పష్టమైన చర్మాన్ని అందించడంలో సహాయపడుతుంది మరియు మీ ముఖంపై ఉన్న అన్ని మొటిమలు లేదా వృద్ధాప్య సంకేతాలను వదిలించుకోవడానికి మీకు సహాయం చేస్తుంది.

ఈ విటమిన్లు తీసుకుంటే పాట్ట ఆరోగ్యంగా ఉంటుంది..!

గట్ హెల్త్ పైనే మన పూర్తి శరీర ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. మనం తినే ఆహారాన్ని జీర్ణం చేయడంతోపాటు శరీరానికి అవసరమైన పోషకాలను శోషించుకొని వ్యర్థాలను బయటకు నెట్టివేయడంలో ఇది ప్రధాన పాత్ర పోషిస్తుంది. గట్ హెల్త్ సరిగ్గా లేకపోతే..ఎసిడిటీ, గ్యాస్, అజీర్ణం , పాత్తికడుపు తిమ్మిరి, పుల్లని తేనుపు, గుండెల్లో మంట, నిరాశ వంటి సమస్యలు ఎదురవుతాయి. గట్ ఆరోగ్యం సరిగ్గా లేకపోతే, ఇతర భాగాల్లోనూ సమస్యలు వచ్చే ముప్పు ఉంటుంది. గట్ హెల్త్‌ను కాపాడుకోవడానికి.. సమతుల్య ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలి అవసరం. అయితే, కొన్ని విటమిన్లు ప్రత్యేకంగా గట్ ఆరోగ్యానికి మద్దతునిస్తాయి. ఇవి గట్ హెల్త్ మెరుగుపరుస్తాయి.

విటమిన్ ఎ.. విటమిన్ ఎ కొవ్వులో కరిగే విటమిన్, ఇది రోగనిరోధక పనితీరులో కీలకపాత్ర పోషిస్తుంది. విటమిన్ ఎ గట్ లైనింగ్ హెల్త్ కాపాడటానికి.. ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. విటమిన్ ఎ జీర్ణవ్యవస్థను క్రమబద్ధీకరించే కణాల విచ్ఛిన్నం, సమగ్రతను నియంత్రించడానికి సహాయపడుతుంది. విటమిన్ ఏ గట్ లైనింగ్ పోషకాలను సరిగ్గా గ్రహించేలా చేస్తుంది, హానికరమైన పదార్థాలు రక్తప్రవాహంలోకి రాకుండా చేస్తుంది. విటమిన్ ఏ సమృద్ధిగా పొందడానికి.. బొప్పాయి, క్యారెట్, ఆకుకూరలు, గుడ్లు, చేపనూనె, పాలు, గుమ్మడి పండు, జామ పండు, కాలేయం, చెన్న, టొమాటో వంటి ఆహారాలు తీసుకోండి.

విటమిన్ డి.. విటమిన్ 'డి' ని "సన్‌షైన్ విటమిన్" అని పిలుస్తారు. విటమిన్ డి ఎముక ఆరోగ్యానికి మాత్రమే కాకుండా .. గట్ ఆరోగ్యానికీ మేలు చేస్తుంది. విటమిన్ డి రోగనిరోధక వ్యవస్థను మాడ్యులేట్ చేయడానికి, ప్రేగులలో మంటను తగ్గించడానికి సహాయపడుతుంది. విటమిన్ డి లోపం ఇన్ఫ్లమేటరీ ప్రేగు వ్యాధి, ఇరిటేటబుల్ బౌల్ సిండ్రోమ్ వంటి అనారోగ్యాలకు దారితీస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. విటమిన్ డి పొందడానికి ఉదయం, సాయంత్రం పూట 15 నిమిషాల పాటు సూర్యరశ్మిలో ఉండండి. మీ ఆహారంలో కాడ్, షార్క్ వేసల కాలేయనూనె, పాలు, క్యాబేజీ, గుడ్డు వంటి ఆహారాలు తీసుకోండి.

బి గ్రూప్ విటమిన్స్.. బి1 (థయామిన్), బి2 (రిబోఫ్లావిన్), బి3 (నియాసిన్), బి6 (పిరిడాక్సిన్), బి9 (ఫోలేట్), బి12 (కోబాలమిన్)తో సహా బి విటమిన్లు పేగు ఆరోగ్యాన్ని నిర్వహించడానికి సహాయపడతాయి. జీర్ణవ్యవస్థలో ప్రయోజనకరమైన బ్యాక్టీరియా కమ్యూనిటీ అయిన గట్ మైక్రోబయోమ్‌కు మద్దతు ఇవ్వడంలో బి విటమిన్లు కీలక పాత్ర పోషిస్తాయి. బి విటమిన్లు పొందడానికి, మీ ఆహారంలో కోడిమాంసం, పాలు, గుడ్డు, మొక్కజొన్న, గోధుమ, మొలకెత్తే గింజలు, ఆకుకూరలు, ధాన్యాలు, పండ్లు తీసుకోండి.

విటమిన్ సి.. ఇది నీటిలో కరిగే విటమిన్. గాయాలు త్వరగా మానడానికి, రోగనిరోధక శక్తి పెరగడానికి, వాపుగిన ఎముకలు త్వరగా అతుక్కోవడానికి విటమిన్ సి ఉపయోగపడుతుంది. విటమిన్ సి ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, ఇది ఆక్సీకరణ ఒత్తిడి, వాపు నుంచి గట్ లైనింగ్‌ను రక్షించడానికి సహాయపడుతుంది. గట్ లైనింగ్‌ను రక్షించే.. కొల్లాజెన్ ఉత్పత్తికి కూడా మద్దతు ఇస్తుంది. సిట్రస్ జాతి ఫలాలు (నిమ్మ, ఉసిరి), జామకాయలు, టొమాటో, ఆకుకూరల్లో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది.

రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోతున్నారా..?



రాత్రి త్వరగా నిద్రపోయి, తెల్లవారుజామునే నిద్రలేవాలని పెద్దలు అంటూ ఉంటారు. అయితే, మనలో చాలామంది దీనికి రివర్స్ ఫాలో అవుతూ ఉంటారు. ఈ డిజిటల్ యుగంలో.. యువత, కాలేజీ స్టూడెంట్స్ అర్ధరాత్రి వరకు ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు ముందేసుకుని కూర్చుంటున్నారు. కొందరు పనిలో పడి.. రాత్రి 12 దాటినా మేలకువగానే ఉంటున్నారు. రాత్రి బాగా పొద్దుపోయాక నిద్ర పోవడం, ఆలస్యంగా లేవడం వల్ల మన 'జీవ గడియారంలో ఎన్నో మార్పులు జరుగుతాయని నిపుణులు అంటున్నారు. దీంతో శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరిస్తున్నారు. బ్రిటన్‌లోని నార్త్ వెస్ట్రన్, సర్రే యూనివర్సిటీలు ఇటీవల జరిపిన పరిశీలన ప్రకారం.. రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోయేవారిలో డయాబెటిస్, మానసిక సమస్యలు, నాడీ సంబంధ సమస్యలు, ఉదర కోశ, గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతాయని వెల్లడైంది.

ఆయుర్దాయం తగ్గిపోతుంది..

లాన్సెంట్ ఆరోగ్య అధ్యయనంలో భాగంగా దక్షిణ కొరియాలోని 3757 మందిని ఒక బృందం పరిశీలించింది. 16.7 సంవత్సరాల పరిశోధన తర్వాత, 40 నుంచి 69 సంవత్సరాల మధ్య వయస్సు గల వ్యక్తులు నిద్రపోవడానికి ఎక్కువ సమయం తీసుకునేవారి ఆయుర్దాయం తగ్గే ప్రమాదం ఉందని గుర్తించారు. మనం ఆరోగ్యంగా ఉండటానికి నిద్ర చాలా ముఖ్యమైన అధ్యయనం స్పష్టం చేసింది.

అభిజ్ఞా పనితీరు దెబ్బతింటుంది.. రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోవడం వల్ల.. జ్ఞాపకశక్తి, నిర్ణయం తీసుకోవడం, సమస్య-పరిష్కారం వంటి అభిజ్ఞా విధులు దెబ్బతింటాయి. ఇది ఏకాగ్రత, ఉత్పాదకతపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుంది. శారీరక, మానసిక శ్రేయస్సు కోసం నిద్ర చాలా అవసరం. దీర్ఘకాలిక నిద్రలేమి అభిజ్ఞా పనితీరు, మానసిక స్థితి, మొత్తం ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది.

బరువు పెరుగుతారు.. నిద్రవిధారం క్రమరహితంగా ఉంటే.. హార్మోన్ల సమతుల్యతపై ప్రభావం పడుతుంది. ముఖ్యంగా ఆకలి, జీవక్రియలను నియంత్రిస్తాయి. రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోయేవారికి.. ఊబకాయం, అధిక బరువు ముప్పు పెరుగుతుంది. నిద్ర అస్థిరంగా ఉన్నప్పుడు, లెప్టిన్, గ్రెలిన్ వంటి ఆకలి, సంపూర్ణతను సూచించే హార్మోన్లు అసమతుల్యత చెందుతాయి. దీనివల్ల ఆహారం ఎక్కువగా తింటూ ఉంటారు. కేలరీలను సమర్థవంతంగా బర్న్ చేసే సామర్థ్యాన్ని తగ్గించవచ్చు. తద్వారా బరువు పెరుగుతారు.

రోగనిరోధక వ్యవస్థ బలహీనపడుతుంది.. దీర్ఘకాలిక నిద్ర లేమి రోగనిరోధక వ్యవస్థపై హానికరమైన ప్రభావాలను కలిగిస్తుంది. శరీరానికి స్థిరంగా తగినంత విశ్రాంతి లేనప్పుడు, అనారోగ్యాలు, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షించే దాని సామర్థ్యం రాజీపడుతుంది. అవసరమైన రోగనిరోధక కణాలు, ప్రతిరోధకాలను ఉత్పత్తి చేసే రోగనిరోధక వ్యవస్థ సామర్థ్యం తగ్గిపోతుంది.

షుగర్ పెరుగుతుంది. 7 గంటల కంటే తక్కువ నిద్రపోవడం మధుమేహం నిర్వహణను గణనీయంగా క్లిష్టతరం చేస్తుంది. నిద్రలేమి ఇన్సులిన్ నిరోధకతను పెంచుతుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం శరీరానికి మరింత సవాలుగా మారుతుంది. రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోతే.. హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తుంది. ఈ కారకాలు డయాబెటిస్ ఉన్న వ్యక్తుల్లో బ్లడ్ షుగర్ లెవల్స్‌ను తగ్గించడం కష్టం అవుతుంది.

కిడ్నీలు కాపాడుకోవాలంటే ?



ఇటీవల కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతూ.. ఆసుపత్రి పాలవుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఇందుకు ప్రధాన కారణం ఆహారపు అలవాట్లేనని నిపుణులు చెబుతున్నారు. సొంత అలవాట్లను నియంత్రించుకోలేకపోవడంతో శరీరానికి హాని కలుగుతుందని అంటున్నారు. మధ్య వయస్సు వచ్చేసరికి కిడ్నీ సంబంధిత వ్యాధికి గురికాకుండా ఉండాలంటే.. చిన్న వయసు నుంచే కొన్ని ఆహారపు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. ఏయే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలో ఇక్కడ తెలుసుకోండి.

అధికంగా ఉప్పు వినియోగం: ఆహారంలో ఉప్పు వినియోగం ఎక్కువగా ఉండకూడదు. అధిక ఉప్పు వినియోగం అధిక రక్తపోటుకు కారణమవుతుంది. దీంతో మూత్రపిండాలకు హాని కలిగించే అవకాశం ఉంటుంది.

అధిక ప్రొటీన్ తీసుకోవడం: ప్రొటీన్ మన శరీరానికి ఎంతో ముఖ్యం. కానీ అధిక ప్రొటీన్ తీసుకోవడం మూత్రపిండాలపై కూడా ప్రభావం చూపుతుందని నిపుణులు సూచిస్తున్నారు. యువత మాంసాహారం వంటి అధిక ప్రొటీన్లు కలిగిన ఆహారాన్ని లిమిట్‌లో తీసుకోవాలని సూచిస్తున్నారు.

అతిగా టీ, కాఫీ తాగడం: టీ, కాఫీ, ఇతర కెఫిన్ కలిగిన పానీయాల అధిక వినియోగం మూత్రపిండాలపై ప్రభావం చూపుతుందని అంటున్నారు. ముఖ్యంగా చిన్న వయస్సులో, ప్రజలు అలసటను నివారించడానికి ఇలా చేస్తారు, ఇది దీర్ఘకాలికంగా ప్రమాదకరంగా ఉంటుంది.

వేయించిన ఆహారాన్ని తినడం: ఎక్కువ నూనె, వేయించిన ఆహారం తింటే అధిక బరువుకు కారణం అవుతుంది. ఇది మూత్రపిండాలపై ప్రభావం చూపుతుంది. ఫ్రెంచ్ ఫ్రైస్, చిప్స్ లేదా చికెన్ ఫ్రైస్ వంటి వాటిని తినే అలవాటు ఉంటే మానుకోండి.

మద్యం సేవించడం: మద్యపానం అలవాటు అన్నింటికీ ప్రమాదమే. ముఖ్యంగా కిడ్నీ సంబంధిత వ్యాధులకు కారణం అవుతుంది. మద్యం ఎక్కువగా తీసుకునే వారి కిడ్నీలు త్వరగా పాడవుతాయి. మద్యపానానికి ఎంత దూరంగా ఉండే.. మీరు అంత ఆరోగ్యంగా ఉంటారు.

మీరూ క్రీమ్ బిస్కెట్లు తింటున్నారా?

చాలా మంది బిస్కెట్లు ఇష్టంగా తింటుంటారు. క్రీమ్ బిస్కెట్లు, సాల్ట్ బిస్కెట్లు, బేకరీ బిస్కెట్లు, క్రీమ్ క్రాకర్లు, మేరీ బిస్కెట్లు ఇలా ఆకలిగా అనిపించిన ప్రతిసారి ఇష్టమైన బిస్కెట్లు లాగించేస్తుంటారు. సాధారణంగా బిస్కెట్లు మనకు ఆల్ టైమ్ ఫేవర్ స్నాక్స్. బిస్కెట్ ప్యాకెట్, ఓ నీళ్ల బాటిల్ ఉంటే చాలు ఆకలి క్షణాల్లో మాయం అవుతుంది.

చాలా మంది ఒకేసారి ప్యాకెట్‌లోని 8-10 బిస్కెట్లు తింటుంటారు. కానీ ఇది ఎంతమాత్రం మంచిది కాదంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఇలా తినడం వల్ల శరీరానికి అనేక విధాలుగా హాని తలపెడుతుందట. ముఖ్యంగా జీర్ణ సమస్యలు రావచ్చు, మలబద్ధకం సమస్య తలెత్తే ప్రమాదం ఉందంటున్నారు.

ముఖ్యంగా క్రీమ్ బిస్కెట్లలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఫ్యాట్ కూడా ఎక్కువగానే ఉంటుంది. కాబట్టి ఒకేసారి ఎక్కువ సంఖ్యలో క్రీమ్ బిస్కెట్లు తింటే బరువు వేగంగా పెరుగుతారట.

బరువు పెరగడం వల్ల ట్రైగ్లిజరైడ్స్, కొలెస్ట్రాల్ సమస్యలు వస్తాయి. అందువల్లనే ఆకలిగా అనిపించినప్పుడు బిస్కెట్లు లాగించేయకూడదట. పొరపాటున కూడా క్రీమ్ బిస్కెట్లు తినకూడదు. ఇది గుండె సమస్యల ప్రమాదాన్ని పైతం పెంచుతుంది.క్రీమ్ బిస్కెట్ల తీపి రుచి మరింతగా ఆకట్టుకుంటుంది. ఈ బిస్కెట్‌లోని తీపి సమస్యకు ప్రధాన కారణం. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ రకమైన బిస్కెట్ కడుపులోకి చేరిన తర్వాత రక్తంలో చక్కెర స్థాయిని త్వరగా పెంచుతుంది. షుగర్ ఉన్నవారు క్రీమ్ బిస్కెట్లు తినకూడదు.

క్రీమ్ బిస్కెట్లలో బ్యూటిలేటెడ్ హైడ్రాక్సీయానిసోల్, బ్యూటిలేటెడ్ హైడ్రాక్సీటోల్యూన్ అనే రెండు పదార్థాలు ఉంటాయి. ఈ రెండు శరీరానికి చాలా హానికరం. బిస్కెట్లను మైదా పిండితో తయారు చేస్తారు. కానీ ఓట్స్‌తో తయారు చేసిన బిస్కెట్లలో క్రీమ్ ఉండదు. మైదాతో తయారు చేసే క్రీమ్ బిస్కెట్లలో కార్బోహైడ్రేట్స్ అధికంగా ఉంటాయి. వీటిని రోజూ తీసుకోవడం వల్ల కూడా మలబద్ధకం వస్తుంది.

అందుకే కళ్ల చుట్టూ నల్లటి వలయాలు.. ..!

రాత్రిళ్లు కంటి నిండా నిద్రపట్టకపోయినా.. పని ఒత్తిడి, ఎక్కువ సేపు ల్యాప్‌టాప్ లేదా మొబైల్ స్క్రీన్ చూడటం.. వంటి పలు కారణాల వల్ల కళ్ల చుట్టూ నల్లటి వలయాలు ఏర్పడుతుంటాయి. లైఫ్‌స్టైల్ డార్క్ సర్కిల్స్ సమస్య మరింత తీవ్రతరం చేస్తుంది. అయితే, ఇది కేవలం స్ట్రెస్, నిద్రలేమి, స్క్రీన్ చూడటం వల్ల మాత్రమే కాకుండా శరీరంలో పోషకాహార లోపం వల్ల కూడా కళ్ల చుట్టూ నల్లటి వలయాలు ఏర్పడతాయి.

ప్రతి రాత్రి నిద్రపోయే ముందు కంటి చుట్టూ క్రీమ్ వాడటం వల్ల నల్లటి వలయాలు పెరగకుండా నిరోధించవలేం. అందుకు ఆహారంపై కూడా దృష్టి పెట్టాలి. పోషకాహార లోపం వల్ల కూడా నల్లటి వలయాలు పెరుగుతాయి. విటమిన్ ఎ చర్మంపై యాంటీ ఏజింగ్ ఇంగ్రిడియంట్‌గా పనిచేస్తుంది. ఇది చర్మం స్థితిస్థాపకతను పెంచడంలో సహాయపడుతుంది. ముడతలు, చర్మ అలర్జీలను నివారించడానికి పనిచేస్తుంది. విటమిన్ ఎ కంటి చుట్టూ నల్లటి వలయాలను తొలగించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆహారంలో ఎరుపు-పసుపు-ఆకుపచ్చ క్యాప్సికమ్, బొప్పాయి, పాలకూర వంటి కూరగాయలు, పండ్లను అధికంగా తీసుకోవాలి.

చర్మ సంరక్షణ కోసం విటమిన్ సి అధికంగా ఉండే పండ్లు, కూరగాయలను తినడం చాలా అవసరం. విటమిన్ సి చర్మంలో కొల్లాజెన్ పెరుగుదలకు సహాయపడుతుంది. ఇది చర్మానికి రక్త ప్రసరణను పెంచి.. కణాలకు ఆక్సిజన్ సరఫరాను అందిస్తుంది. కాబట్టి మీ రోజువారీ ఆహారంలో నిమ్మ, ఉసిరి, బెర్రీలు మొదలైనవి ఉండేలా చూసుకోవాలి.

చర్మ సంరక్షణలో విటమిన్ ఇ కూడా చాలా అవసరం. ఇది చర్మంపై ముడతలు, కళ్ల చుట్టూ ఉబ్బినట్లు ఉండటాన్ని నివారిస్తుంది. విటమిన్ ఇ లోని యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. విటమిన్ ఇ అధికంగా ఉండే వాల్ నట్స్, చియా సీడ్స్, ఫ్లాక్స్ సీడ్స్ మొదలైన వాటిని రోజువారీ ఆహారంలో తీసుకోవాలి.

కళ్ల చుట్టూ నల్లటి వలయాలను తగ్గించడంలో విటమిన్ కె అధికంగా ఉండే ఆహారాలను కూడా తీసుకోవాలి. విటమిన్ కెలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇది చర్మంపై మచ్చలను తొలగించడంలో సహాయపడుతుంది. పచ్చి కూరగాయలు ఎక్కువగా తినాలి. శరీరంలో జరన్ లోపం ఉన్నా కళ్ల చుట్టూ నల్లటి వలయాలు ఏర్పడతాయంటున్నారు ఆరోగ్య నిపుణుల. జరన్ రక్తంలో హెమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. కణాలకు ఆక్సిజన్‌ను అందించి.. కళ్ల చుట్టూ ఉన్న చర్మాన్ని మృదువుగా ఉంచుతుంది. పప్పులు, బెల్లం, వివిధ కూరగాయలు, పండ్లలో జరన్ అధికంగా ఉంటుంది.

పటిక బెల్లం ఆరోగ్య ప్రయోజనాలు



పటిక బెల్లం నీటిలో క్రిమినాశక, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఈ పటిక బెల్లం నీటిని తాగితే ఏమి జరుగుతుందో తెలుసుకుందాము. శరీరంలోని అంతర్గత లేదా బాహ్య రక్తస్రావాన్ని తగ్గించడానికి పటిక నీరు చాలా ఉపయోగపడుతుంది. దగ్గు, శ్లేష్మం లేదా కఫం వున్నవారు ఈ నీటిని తాగితే ఉపశమనం కలుగుతుంది.

పటిక నీరు అన్ని రకాల ఇన్ఫెక్షన్లను, శారీరక మంటను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. పటిక నీరు శరీరం నుండి వ్యర్థాలను తొలగించడం ద్వారా డిటాక్స్ ప్రక్రియను ప్రారంభిస్తుంది. పటిక నీరు సరైన మోతాదులో తాగడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. పటికను తీసుకోవడం వల్ల మలబద్ధకం, ఎసిడిటీ, గ్యాస్ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. పటిక బెల్లం తీసుకుంటే రక్తహీనత సమస్య తగ్గి, హిమోగ్లోబిన్ కౌంట్‌ను పెంచడంలో సహాయపడుతుంది.

సీఎం క్యాంపు ఆఫీస్ ముట్టడికి నిరుద్యోగుల యత్నం.. ఉద్రిక్తత

విజయవాడ: తక్షణమే మెగా డీఎస్సీ నిర్వహించాలని యువజన సంఘాల నాయకులు, నిరుద్యోగులు పిలుపునిచ్చిన 'చలో సీఎం క్యాంపు కార్యాలయం' ముట్టడి ఉద్రిక్తతకు దారి తీసింది. ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని విజయవాడలోని బందర్ రోడ్డు రాఘవయ్య పార్కు నుంచి తాడేపల్లికి వెళ్లాలని తొలుత వీరు నిర్ణయించుకున్నారు. పోలీసులు ముందే అక్కడ మోహరించి ఉండటంతో.. బెంజిసర్కిల్ నుంచి సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడికి బయలుదేరి వెళ్లారు. నేతాజి వంతెన వద్దకు చేరుకోగానే వీరిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో నిరుద్యోగులు, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఆ తర్వాత ఆందోళనకారులను పోలీసులు బలవంతంగా ఉడ్చుకెళ్లి వాహనంలో ఎక్కించి స్టేషన్‌కు తరలించారు.

యువత భవిష్యత్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక సమత కళాశాలలో ఆర్ట్ అఫ్ లివింగ్ అర్హనైజేషన్ ఆధ్వర్యంలో యువత భవిష్యత్తు గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ట్ అఫ్ లివింగ్ అర్హనైజేషన్ డైరెక్టర్ గౌరవ్ శ్రీనివాస్ గారు విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగించారు. ప్రస్తుతం యువత వ్యసనాలకు బానిసలు అవుతున్నారని, వీరిని సక్రమ మార్గంలో నడిపేందుకు ఈ. డి .యు .యూత్ అసోసియేషన్ వారు విద్యార్థులకు సలహాలు సూచనలు ఇవ్వడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలియజేశారు. సుమారుగా 25 వేల మంది యువతతో జనవరి 30న ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్. డాక్టర్. ఎస్ .విజయ రవీంద్ర గారు, మరియు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్. జ .శ్రీనివాసరావు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

జనవరి 14, 15 తేదీల్లో జీ తెలుగు పండగంటే ఇట్టా వుండాలా మరియు బావ మరదళ్ల సరదా సంక్రాంతి సంబరాలు

విజయవాడ, (విశాఖ సమాచారమ్): వెండితెర, బుల్లితెరపై ప్రేక్షకులను అలరించే అందాల తారలు అంతా కలిసి ఓకే వేదికపై చేరి ఘనంగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్న ప్రత్యేక కార్యక్రమం పండగంటే ఇట్టా వుండాలా జనవరి 14న సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుంది. యాంకర్ రవి, వర్షిణి ప్రముఖ నటుడు రాజ శేఖర్, ఆయన సతీమణి జీవిత సందడి చేసిన ఈ వేడుక ఆద్యంతం వినోదం,నవ్వులు, ఉత్సాహంతో కోలాహలంగా సాగుతుంది. ఈ కార్యక్రమంలో ముందుగా వాతావరణాన్ని తేలికపరచడానికి అంత్యాక్షరి పోటీ నిర్వహించగా, అందులో పడమటి సంధ్యా రాగం సీరియల్ నటీనటులు, గాయనీగాయకుల మధ్య ప్రధానంగా పోటీ జరుగుతుంది. ఇక, ఆ తర్వాత డ్రామా జూనియర్ కిడ్స్ రాజ శేఖర్, జీవితలకు అంకితమిస్తూ చేసిన స్కిట్ అందరినీ భావోద్వేగానికి గురిచేయడం ఖాయం.

ఈ కార్యక్రమంలో వినోదాన్ని రెట్టింపు చేసేందుకు ఫన్-టాస్టిక్ అవార్డుల ప్రకటనతో మరింత సందడి నెలకొంటుంది. చమత్కారంగా మరియు వినోదాత్మకంగా ఉండే ఫెంటాస్టిక్ అవార్డ్స్ లో టీవీ సెలబ్రిటీలు అత్యంత ఉత్కణ్ఠకరమైన, ఫన్నీ అవార్డులను తీసుకోడానికి పోటీ పడతారు. వీటిని అత్యంత హాస్యభరితమైన రీతిలో ఎప్పటికీ గుర్తిండేలా అందిస్తారు. ఈ ఫన్-టాస్టిక్ అవార్డుల ప్రదానం తర్వాత ప్రేక్షకులకు మరొక సర్ప్రైజ్ ప్లాన్ చేసింది జీ తెలుగు. సంక్రాంతి అనగానే గుర్తుకువచ్చేది రకరకాల వంటలు, పిండి వంటలు. ఆ సంప్రదాయాన్ని, సంస్కృతిని ఇనుమడించేలా మునుపెన్నడూ లేనివిధంగా రికార్డు సంఖ్యలో 500 రకాల ఆహార పదార్థాలతో తయారుచేసిన అతిపెద్ద థాలీని తయారు చేసింది. రకరకాల ప్రాంతాలకు చెందిన స్వీట్లు, పిండి వంటలు, పచ్చళ్లు, పొడులు, కూరలు.. ఇలా 500 రకాల వైవిధ్యమైన ఆహారపదార్థాలను ప్రత్యేక నైపుణ్యం గల పాకశాస్త్ర నిపుణులతో చేయించి నోరూరించేలా అతిపెద్ద థాలీని వడ్డించి సంక్రాంతి పండుగ విశిష్టతను చాటారు.

రెండో రోజు బావ మరదళ్ల సరదా సంబరంగా ప్రసారం కానున్న ఈ కార్యక్రమంలో శ్యామల, సౌమ్య యాంకర్ గా వ్యవహరించగా జీ తెలుగు పాపులర్ నటీనటులతో పాటు ప్రముఖ నటీనటులు రాశి, ఆమని, సుమన్ పాల్గొని వినోదాన్ని రెట్టింపు చేశారు. 'సలార్' సినిమాలో నటించిన బాల నటులు వేసిన స్కిట్లు, చేసిన అల్లరి అద్యంతం వినోదాన్ని పంచుతుంది. ఈ సంక్రాంతి వేడుకలో హనుమాన్ చిత్రబృందం కూడా పాల్గొని ప్రేక్షకులను అలరించనుంది. ఈ జనవరి 14, 15 తేదీల్లో సంప్రదాయం, వినోదం, సంక్రాంతి స్ఫూర్తితో పండుగ జరుపుకునేందుకు సన్నద్ధమవుతున్నారు. కాబట్టి, ఆనందం, నవ్వులు మరియు మరపురాని ప్రదర్శనలతో జీ తెలుగు అందిస్తున్న ఈ ప్రత్యేక కార్యక్రమాలని పండగ వేళ మీరూ మిస్ కాకండి!

జనవరి 12న రామనారాయణంలో రంగవల్లులు పోటీలు

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణం లో జనవరి 12వ తేదీ ఉదయం 10 గంటలకు రంగవల్లులు పోటీలు నిర్వహిస్తున్నామని ఎన్ సీఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ పేర్కొన్నారు .పోటీల్లో విజేతలుగా నిలిచినటువంటి వారికి అదే రోజున బహుమతి ప్రదానం ఉంటుందని అన్నారు. పోటీలలో పాల్గొనేవారందరికీ భోజనాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. 14వ తేదీ ఉదయం 10 గంటలకు రామనారాయణంలో గోదా కళ్యాణం నిర్వహిస్తున్నామని ఆ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొనాలని కోరారు. పూర్తి వివరాలకు 7013667600, 93470 17144 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ఈ నెల14నుంచి మార్చి 20 వరకు రాహుల్ న్యాయ యాత్ర

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వం కోసం దేశ ప్రజలు ఎదురు చూస్తున్నారని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొయ్య రామకృష్ణ యాదవ్ అన్నారు. ఈనెల 14నుంచి మార్చి 20వరకు తూర్పు భారత్ నుంచి పశ్చిమ భారత్ వరకూ రాహుల్ తలపెట్టనున్న న్యాయ యాత్రలో దేశప్రజలు, యువత పాల్గొననున్నారని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. 14రాష్ట్రాల్లోని 85 జిల్లాల గుండా దిగ్విజయంగా సాగనున్న ఈ యాత్రలో రాహుల్ కు ప్రజలు జోడోయాత్ర మాదిరిగా నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు. బీజేపీ పై విసిగిపోయిన ప్రజలు మార్పు కోరుకుంటున్నారని రామకృష్ణ ఆశభావం వ్యక్తం చేసారు. జోడో యాత్ర తరువాత తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చినట్లే న్యాయ యాత్ర తరువాత జరగనున్న అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ మిగతా రాష్ట్రాలతో పాటు కేంద్రం లోనూ అధికారం చేపట్టాసుంధన్నారు. వచ్చే ఎన్నికల్లో ఏపీ లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం తధ్యమని యాదవ్ తెలిపారు.

హిందూ డిక్లరేషన్ హిందూ కమిషన్ ఏర్పాటు చేయాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): హిందువుల డిమాండ్ హిందూ ధార్మిక పరిషత్ అధ్యర్యంలో దసపల్ల హోటల్ వేదికలో హిందూసనాతన ధర్మంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది ఈ సమావేశాన్ని హిందూ ధార్మిక పరిషత్ సభాఅధ్యక్షులు పైతా కృష్ణ ప్రసాద్ గారు, మరియు హిందూ ధార్మిక పెద్దలు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు ఉత్తరాంధ్ర నుంచి వివిధ పీఠాల స్వామీజీలు ,ఆధ్యాత్మిక, ధార్మిక సంస్థల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని హిందూ ధర్మం వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు .

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నెల్లిమర్ల దుర్గాపీఠం పీఠాధిపతి చిన్న స్వామి ప్రసంగిస్తూ భారతదేశం సనాతన ధర్మానికి ప్రతీకగా నిలిచిందన్నారు . హిందువుల సాంప్రదాయాలను ఆలయాలను పరరక్షించే దిశగా హిందూ డిక్లరేషన్ హిందూ కమిషన్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు ఆంధ్ర రాష్ట్రాన్ని పాలించే దిశగా ప్రయత్నాలు చేస్తున్న రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో హిందూ డెక్లరేషన్ కి ప్రథమ ప్రాధాన్యతను ఇవ్వాలని అన్నారు ఏ రాజకీయ పార్టీ హిందూ డిక్లరేషన్ హిందూ కమిషన్ కి ప్రాధాన్యతను ఇస్తుందో ఆ పార్టికే మా సంపూర్ణ సహకారం మద్దతు ఉంటుందన్నారు . హిందూ ధార్మిక సంస్థ అధ్యక్షులు బుద్ధరాజు శివాజి మాట్లాడుతూ దేవాలయాల ద్వారా అన్యాక్రాంతమైన లక్షలాది ఎకరాల భూములు, దేవాలయాల ద్వారా వస్తున్న ఆదాయం వాటి వివరాలను శ్వేతపత్రం ద్వారా విడుదల చేయాలన్నారు . ఈనెల 22వ తేదీన అయోధ్యలో శ్రీరామ ప్రాణప్రతిష్ట చేసే సమయంలో రాష్ట్రంలో అన్ని దేవాలయాల ముందు చట్టబద్ధంగా హిందూ కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు .26 రిపబ్లిక్ డే నాడు అన్ని రాజకీయ పార్టీల నాయకులు కు హిందూ డిక్లరేషన్ హిందూ కమిషన్ కావాలని మెమొరాండం ఇవ్వాలని నిర్ణయించారు.

కార్యక్రమంలో కె లలిత , రాగం కిషోర్, ఎ కె బాలాజి, పి వి నారాయణ, రాధాకృష్ణ, మహారాష్ట్ర ప్రసాద్, మాజీ శాసనసభ్యులు పి విష్ణుకుమార్ రాజు ,మాజీ శాసన మండలి శభ్యులు పి.వి.యస్ మాధవ్ ,ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ ,పివి రామారావు , డాక్టర్ రమణమూర్తి , శ్రీనివాస్ ,సిహెచ్ వెంకటపతి రాజు ,ఆధ్యాత్మిక సామాజిక వేత్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై ఎస్మా చట్టం రద్దు చేయాలి. జీతాలు పెంచాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె 30వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జివియంసి గాంధీ విగ్రహం వద్ద దీక్ష శిబిరంలో 30వ అంకెగా నిర్వర్తి విన్నూతంగా నిరసన తెలియజేసారు. అంగన్‌వాడీ దీక్షలకు అఖిలపక్ష రాజకీయపార్టీలు, కార్మిక సంఘాలు సంఘీభావం తెలిపాయి. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎల్.దేవి మాట్లాడుతూ అంగన్‌వాడీలపై ప్రభుత్వం కక్ష సాధింపుచర్యలకు పూనుకోవడం సరైనదికాదన్నారు. అంగన్‌వాడీలకు నోటీసులు పంపుతూ విధులోనికి చేరకపోతే విధులను నుండి తొలగిస్తామనే వంటి బెదిరింపు చర్యలకు భయపడేదేలేదని స్పష్టం చేసారు.

ప్రభుత్వం దిగివచ్చేవరకు జీతాలు పెంచి, గ్రాట్యూటీ అమలు చేసే వరకు ఎన్నాళ్లైనా ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేసారు. వీరి పోరాటానికి సంఘీభావంగా జనసేన పార్టీ విశాఖ జిల్లా అర్బన్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన పార్టీ అంగన్ వాడీ పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు వుంటుదని తెలిపారు. సిపిఎం, సిపిఐ, ఎన్‌యుసిఐ నాయకులు బి.పద్మ, ఎన్.కె.రెహ్మన్ లు మాట్లాడుతూ అంగన్‌వాడీలు చేస్తున్న పోరాటం చరిత్రలో నిలుస్తుందన్నారు. ప్రభుత్వం వీరి సమస్యలు పరిష్కరించకుండా నిర్బంధం ద్వారా ఉద్యమాన్ని అణిచివేయాలి అనుకోవడం అవివేకం అన్నారు. నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరని స్పష్టం చేసారు. అంగన్‌వాడీలపై ఎస్మా చట్టం పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. తక్షణమే ఎస్మా చట్టాన్ని రద్దు చేయాలని, వీరి జీతాలు పెంచాలని, నిర్బంధం ఆపాలని డిమాండ్ చేసారు. సంక్రాంతి లోపు వీరి సమస్యలు పరిష్కరించకపోతే తరువాత రాష్ట్ర వ్యాప్త బంద్ నిర్వహిస్తామని తెలిపారు.

ఈ రోజు 24 గంటల దీక్షల్లో మల్కాపురం సెక్టార్ అంగన్‌వాడీలు పాల్గొన్నారు. ఈ దీక్షల్లో యూనియన్ అధ్యక్షులు వై.తులసీ, వెంకటలక్ష్మి, శ్యామల, రామలక్ష్మి, సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు కె.ఎం.శ్రీనివాసరావు, ఆర్.కె.వి.ఎన్.కుమార్, బి.జగన్, జి.అప్పలరాజు, పి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

పట్టాలు తప్పిన చార్మినార్ ఎక్స్‌ప్రెస్

చెన్నై- హైదరాబాద్ మధ్య నడిచే చార్మినార్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో 50 మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. వారికి అత్యవసర చికిత్స అందిస్తోన్నారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రాణాపాయం కలగలేదు.

ఈ ఉదయం నాంపల్లి రైల్వే స్టేషన్‌లో ఈ ఘటన సంభవించింది. చెన్నైలోని డాక్టర్ ఎంజి రామచంద్రన్ సెంట్రల్ స్టేషన్ నుంచి బయలుదేరిన చార్మినార్ ఎక్స్‌ప్రెస్ ఈ ఉదయం నాంపల్లికి చేరుకుంది. స్టేషన్‌లో ప్రవేశించేప్పుడు ప్రమాదానికి గురైంది. పట్టాలు తప్పింది. ప్లాట్ ఫామ్ నంబర్ 5 మీదికి వచ్చిన అనంతరం పట్టాలు తప్పింది. నేరుగా వెళ్లి ఎదురుగా ఉన్న గోడను ఢీకొట్టింది.

ఈ ఘటనలో సుమారు 50 మంది ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు. వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో నాంపల్లి స్టేషన్‌లో కలకలం చోటు చేసుకుంది. అంబులెన్సుల సైరన్ మోతలతో మారుమోగింది. ప్రయాణికులు, వారి బంధువుల రాకతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

ఈ సమాచారం అందిన వెంటనే దక్షిణ మధ్య రైల్వే అధికారులు నాంపల్లి రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. పరిస్థితిని సమీక్షించారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ప్రాణాపాయం సంభవించలేదని, కొందరు ప్రయాణికులు స్వల్పంగా గాయాలయ్యాయని తెలిపారు. వారికి చికిత్స అందిస్తున్నామని చెప్పారు. పట్టాలు తప్పడానికి గల కారణాలపై రైల్వే అధికారులు పూర్తి స్థాయి దర్యాప్తునకు ఆదేశించారు.

బాలగుడబ గ్రామాన్ని సందర్శించి అభివృద్ధి పనులను పరశీలించిన స్థానిక ఎమ్మెల్యే



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మండలం, బాలగుడబ గ్రామాన్ని బుధవారం నాడు సందర్శించిన స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు మండల, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులతో కలిసి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల ప్రగతిని పరిశీలించడం జరిగినది. అనంతరం స్థానిక నాయకులను కలుసుకుని గ్రామ అభివృద్ధిపై ఆరా తీస్తూ గ్రామంలో అవసరం అయిన చోట సీసీ రోడ్లు, కాలువల నిర్మాణం చేపట్టడం జరిగింది అని ఇంకా ఎక్కడైనా అవసరం అయితే తప్పక చేపట్టడం జరుగుతుంది అని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మి రమేష్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు భీమవరపు కృష్ణమూర్తి, సర్పంచ్ పండు, ఎంపీటీసీలు వంగపండు నీలవేణి, బడే రామారావు, మాజీ సర్పంచ్ మువ్వల సత్యం నాయుడు, వైసీపీ సీనియర్ నాయకులు బలగ నాగేశ్వరరావు, యాళ్ళ ఈశ్వర ప్రతాప్, మజ్జ శేఖర్, వివిధ గ్రామాల నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 12వ తేదీ వరకు క్లెముల పరిష్కారం



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ముసాయిదా ఓటరు జాబితాపై అందిన క్లెములు, అభ్యంతరాలను ఈ నెల 12తేదీ వరకు పరిష్కరించడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోవింద రావు తెలిపారు. బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితాపై 2024 జనవరి 12వ తేదీ వరకు వచ్చిన క్లెములు, అభ్యంతరాలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈది జాబితాను 22వ తేదీన ప్రచురణ చేయడం జరుగుతుందన్నారు. 25వ తేదీన జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకుని కొత్తగా నమోదైన యువ ఓటరులకు ఓటరు గుర్తింపు కార్డులను అన్ని మండల కేంద్రాల్లో అందజేయనున్నట్లు వెల్లడించారు. జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 186354 ఫారాలు స్వీకరించగా, వాటిలో 179811 ఫారాలు పరిష్కరించి ఓటరు జాబితాలో చేర్పడం జరిగిందని తెలిపారు. ఫారమ్ 6 దరఖాస్తులు 43061 స్వీకరించగా 1093 తిరస్కరణ, 41968 నమోదు అయినట్లు తెలిపారు. ఫారమ్ 7 దరఖాస్తు 46067 లకు 2636 తిరస్కరణ, 212 పరిశీలన 42937 నమోదు, 282 పరిశీలన, ఫారమ్ 8 దరఖాస్తులు మొత్తం 97225 దరఖాస్తులకు 1262 తిరస్కరణ, 1050 పరిశీలన 94905 దరఖాస్తులు నమోదు కాగా 8 పెండింగ్ లో ఉన్నట్టు వివరించారు.ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్లపై ప్రజలకు అవగాహన కల్పించుటకు జిల్లాలో శాశ్వత సెంటర్లు, మొబైల్ ప్రదర్శన వ్యాన్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా ఎన్నికల కార్యాలయం మరియు రిటర్నింగ్ అధికారి ప్రధాన కార్యాలయం లేదా రెవెన్యూ సబ్-డివిజన్ అధికారుల వద్ద శాశ్వత సెంటర్లు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొబైల్ ప్రదర్శన వ్యాన్‌ఏర్పాటు చేయడం జరిగిందని, మొబైల్ వ్యాన్ షెడ్యూలు ముందుగా తెలియజేయడం జరుగుతుందని, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో ప్రజలను పాల్గొనేలా ప్రోత్సహించాలని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావు, బి.ఎస్.పి. పార్టీ ప్రతినిధి తామరకండి వెంకటరమణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిదులు వి. శ్రీనివాసరావు, ఎస్. ఉమామేశ్వరరావు , ఆప్ పార్టీ ప్రతినిధి పి.రవికుమార్, జనసేన పార్టీ ప్రతినిధి పైల శ్రీనివాసు, ఎన్నికల సూపరింటెండెంట్ డి. రవి కుమార్, తదితరులు, పాల్గొన్నారు.

17 వ వార్డులో గడప గడపకు కార్యక్రమంలో ఇన్‌చార్జి అవినాష్ పర్యటన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బుధవారం విజయవాడ, తూర్పు నియోజకవర్గం పరిధిలో ఉదయం గడప గడప కార్యక్రమం నిర్వహించి 17వ డివిజన్ కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి ఆధ్వర్యంలో తూర్పు నియోజకవర్గం ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్ పర్యటించారు. ప్రజలందరిని సమస్యలను అడిగి తెలుసుకొనగా, సంక్షేమ పథకాలు పొందిన ప్రతి లబ్ధదారులు అవినాష్‌ని పొగడతలతో ముంచెత్తారు. ప్రతి ఒక్కరు వారి సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని దేవినేని అవినాష్ అన్నారు. 17వ డివిజన్ మాజీ కార్పొరేటర్, వైయస్.ఆర్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లిబొడ్డు అప్పలనాయుడులి గారు ఏధిలో పూల వర్షం కురిపిస్తూ, మాలలు వేసి, హారతులు ఇస్తూ, బ్రహ్మరథం పట్టారు. అప్పలనాయుడు మాట్లాడుతూ, ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులు ఈ డివిజన్‌కు జగన్ అన్న ప్రభుత్వమే చేసిందని, అనాటి నుండి ఈనాటి వరకు మా డివిజన్‌కు న్యాయం చేసింది రాజన్న కుటుంబమే అని, తాము విశ్వాసంతో మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి గారినే ముఖ్యమంత్రిని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గా గారు, 17వ డివిజన్ కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి, పార్టీ నాయకులు, గ్రుహ సారధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేపకొమ్మలు కట్టుకొని అమ్మవారి నామస్మరన చేస్తు వినూత్న ప్రదర్శన

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): మున్సిపల్ పారిశుద్య,ఇంజనీరింగ్ ,వాటర్ సెక్టర్ కార్మికుల 16.వ.రోజు సమ్మెలో భాగంగా సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ, చీపురుపల్లి సింహాచలం.ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం సమ్మె శిబిరం వద్దనుండి,నాలుగురోడ్డు కూడలి వరకు ప్రదర్శనేసి వింతగా నిరశన తెలిపారు.సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని అన్నారు.

మున్సిపల్ కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ అప్కాస్ విధాన కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని, ఇంజనీరింగ్ వర్కర్స్ అందరికీ హెల్త్ అలవెన్స్ రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి శివ,బంగారు రాజేసు, గుంట్రెడ్డి గంగయ్యలు, తాడ్డి వినయ్ ,వంగపండు అప్పలనాయుడు, మేడిశెట్టి కృష్ణ, అరసాడతాతబాబు, క్రాంతి, రమేశు, శ్రీను, నాగవంశం మల్లేసు,బంగారు రవి,నిర్మల ఇప్పలమ్మ, పాపులమ్మ పడాల సంకు,వెంకన్న ,సాయి,రవి, సత్తిరాజు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

అడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన మాజీ మంత్రి

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి జివియంసి పరిధి లో గల తగరపువలస బంతాట మైదానం లో అడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమం ను మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన గౌ ముత్తంశెట్టి శ్రీనివాసరావు - ఉమ్మడి విశాఖ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ముత్తంశెట్టి శివ నందీష్ బాబు ముఖ్య అతిథిగా జివియంసి 1,2 వార్డు వైసిపి శ్రేణులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

క్రీడా పోటీలను ప్రారంభోత్సవం కి విచ్చేసిన అవంతి శ్రీనివాసరావు కి వైసిపి శ్రేణులు - క్రీడా కారులు ఘన స్వాగతం పలకడం జరిగింది.

మండల స్థాయి నుంచి వచ్చిన క్రీడా కారులును అవంతి - శివ నందీష్ బాబు పేరు పేరునా పరిచయం చేసుకోవడం జరిగింది.

కార్యక్రమం ను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ క్రీడలు అనేవి పలు ప్రాంతాలు మధ్య విభిన్న మనస్తత్వాలు కలిగిన క్రీడాకారులు మధ్య మధ్య మంచి స్నేహ బంధాలు ను పెంపొందిస్తాయని,అటలో గెలుపు ఓటములు సహజం ఓడిన వారు బాగా లేదు అనే భావన పక్కన పెట్టి ఓటమి రాబోయే గెలుపు కు నాంది గా భావించాలని,అలాగే క్రీడాకారులకు గెలుపు కంటె అతి ప్రాముఖ్యమైనది క్రమశిక్షణ తో కూడిన క్రీడా స్ఫూర్తి ని మైదానం లో కనపడం అనేది మరవకూడదని హితవు పలికారు.ప్రతిభా వంతులైన క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యతను గుర్తించి వారిని పైకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి క్రీడలకు నిధులు మంజూరు చేసి క్రీడలకు పెద్దపీట వేసారని, ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు ను విద్య తో పాటు పాఠశాల దశ నుంచే క్రీడల వైపు మక్కువ చూపేలా ప్రోత్సాహించి వారిలో ఉన్న ప్రతిభకు సరైన గుర్తింపు వచ్చేలా చేయాలని,ఈరోజు నేను ప్రాతినిధ్యం వహిస్తున్న భీమిలి లో అంతర్ జిల్లా ల ఫుట్ బాల్ టోర్నమెంట్ జరగడం చాలా సంతోషం గా ఉందని, రాష్ట్ర నలు మూలలు నుంచి వచ్చిన క్రీడాకారులు కు అన్ని రకాల సదుపాయాలు కల్పించి ఎలాంటి లోటు రానీయకుండా చూడాలని ఆర్గనైజేషన్ వారికి ఆదేశాలు జారీ చేస్తూ గెలుపు ఓటములు కు అనుగుణంగా క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి ని కనపరచాలని మాట్లాడారు.

అనంతరం అవంతి శివ నందీష్ బాబు కాసేపు క్రికెట్ ఆడి మైదానంలో అలరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో - ఉమ్మడి విశాఖ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ముత్తంశెట్టి శివ నందీష్ బాబు - ప్రభుత్వ అధికారులు - జివియంసి 1,2 వార్డు వైసిపి శ్రేణులు - ఆయా పదవుల్లో ఉన్న వారు - సచివాలయం కన్వినర్ లు గృహ సారథులు - కార్యకర్తలు - మండలం స్థాయి క్రీడాకారులు పాల్గొన్నారు.

పేదింట్లో ఉచిత ఆరోగ్య ప్రదాత జగనన్న అంటున్న అవంతి

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన గౌ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 1వ వార్డు తగరపువలస బంతాట మైదానంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టడం జరిగింది.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో అందించే వైద్య సేవల శిబిరాల విషయంలో ఎక్కడా ఎలాంటి రాజీ పడవద్దు అంటున్న మాజీ మంత్రి అవంతి.

కార్యక్రమంను ఉద్దేశించి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్య వంతమైన సమాజమే లక్ష్యంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష అనే వినూత్న కార్యక్రమం కి శ్రీకారం చుట్టిందని,దీని ప్రాముఖ్యమైన లక్ష్యం ప్రతీ పేదవాడికి ఉచిత వైద్యం అందించాలన్నదే అని,ఇందులో భాగంగా వైద్యులు స్వయంగా ప్రజలు చెంతకు వెళ్ళి ,వారికి వివిధ రకాల వైద్య పరీక్షలు చేసి ఉచిత మందులు అందజేస్తున్నారు అని,ఆరోగ్య శ్రీ మొట్ట మొదటి గా గుర్తుకు వచ్చేది దివంగత ముఖ్యమంత్రి రాజన్న అని, ఆరోగ్య శ్రీ సృష్టి కర్త అయితే ఆయన కుమారుడైన జగనన్న ఆరోగ్య ప్రదాత అని,ఆయన మస్తిష్కం లో పుట్టిన ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వాడ వాడలా ప్రతీ వీధికి ప్రతీ గడప కు ప్రతీ కుటుంబం కి చేరువై ఈ ఆరోగ్య సురక్ష శిబిరాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అంతేకాక గ్రామ గ్రామాన నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తుంది అని,జగనన్న ప్రవేశపెట్టి ఆరోగ్య సురక్ష పై ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించడం తో పాటు విద్య శిబిరాలు నిర్వాహణ తో పాటు శిబిరాలకు ప్రజలను తరలించడం లో సంపూర్ణ బాధ్యత ప్రతీ ఒక్కరు తీసుకోవాలని జగనన్న పాలన ఆలోచన విధానం కి విధేయులుగా నడవడమే మన అందరి ప్రామాణికం అని, మదురవాడ జోన్ లో అధిక సంఖ్యలో రోజు వారి కూలి చేసుకునే పేద మధ్యతరగతి ప్రజలు ఉన్నారని నేను యంయల్ఏ గా ఇక్కడే 6 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ముఖ్యమంత్రి గారి ఏమి చొరవతో నిర్మాణం చేపట్టి మెరుగైన వైద్యం అందించడం జరిగింది భీమిలి ప్రజలు దీనిలలో మళ్ళీ గెలిచి మరిన్ని మంచి సేవలు అందిస్తానని మాట్లాడారు.

అనంతరం వైద్య శిబిరం లో వైద్య సేవలు అందిస్తున్న వైద్యులను అవంతి చేతులు మీదుగా సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ముత్తంశెట్టి శివ నందీష్ - ప్రభుత్వ అధికారులు - వైద్య సిబ్బంది - 1,2వార్డు శ్రేణులు - ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు - సచివాలయం కన్వినర్ లు - గృహ సారథులు - ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏ ఎం ఏ ఎల్ కళాశాల కు కంప్యూటర్ కారకు 20 వేల రూపాయలు అందచేసిన అనూజ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఏ ఎం ఏ ఎల్ కళాశాలకు కంప్యూటర్ కారకు పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు బొడ్డేడ అప్పారావు, కార్యదర్శి పెనుమత్సు కృష్ణంరాజు, కోశాధికారి వై జగదీశ్వరరావు ద్వారా ప్రిన్సిపాల్ డాక్టర్ గెల్లా జయ బాబు కి కే నానాజి కుమారుడు 20,000 రూపాయలను అనూజ్ అందజేశారు. ఇటీవల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న సోలార్ యూనిట్, పూర్ విద్యార్థుల సహకారం తో నిర్మాణమైన డైనింగ్ హాల్ షెడ్, పూర్వ విద్యార్థుల అందజేసిన కంప్యూటర్లను సంఘ ప్రతినిధులు అంతా పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు: విద్యార్థి, యువజన జేఏసీ రాష్ట్ర నాయకుడు ఆడారి కిషోర్ కుమార్, యాజమాన్య కమిటీ సభ్యులు వాసిరెడ్డి బాలకృష్ణ, కళాశాల పర్యవేక్షకురాలు పెంటకోట అనురాధ, పద్మనాభుని రాజేశ్వర ప్రసాద్, కోరిబిల్లి లావణ్య, పీ డీ డాక్టర్ కేవీఎస్ నాయుడు, ఐక్యూఎస్ కన్వీనర్ నిరంజన్ కుమార్, బీఎం నాయుడు, విశ్రాంత ఇంజనీరింగ్ అధికారి ఎం చిన్నారావు, కొణతాల రాజేంద్ర ప్రసాద్, కొణతాల రామ చంద్రరావు, బీ పీ కన్నారావు, ఆడారి జోగింద్ర, బుద్ధ కిషోర్, అంకంరెడ్డి సూరిబాబు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ డైనింగ్ హాల్లో కొన్ని స్టీల్ బెంచీలు ఏర్పాటు చేయడానికి ఇప్పటికే కొందరు దాతలు ముందుకు వచ్చారన్నారు. మిగిలిన బెంచీ ఏర్పాటు చేయడానికి పూర్వ విద్యార్థులైన దాతల సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెలాఖరులోగా నా కు అక్రెడిషన్ కి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించాల్సి ఉన్నందున ఈలోగానే అభివృద్ధి కార్యక్రమాలన్నీ పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. అందుకు పూర్వ విద్యార్థులు అంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఆడుదాం ఆంధ్ర ప్రారంభం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆడుదాం ఆంధ్ర ఆటల్లో భాగంగా బుధవారం అనకాపల్లి జి.ఎం.సి పరిధిలో మండల స్థాయి క్రికెట్ పోటీలను జీవీఎంసీ కార్పొరేటర్లు మందపాటి సునీత. పీలా లక్ష్మి సౌజన్య జాజుల ప్రసన్నలక్ష్మి ప్రారంభించారు. పోటీలో పాల్గొన్న క్రీడాకారులను కార్పొరేటర్ మందపాటి సునీత క్రికెట్ క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలోజోనల్ కమిషనర్ ఏ వెంకటరమణవైయస్సార్ సీపీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, జిల్లా కార్యదర్శి జాజుల రమేష్ వ్యాయామ ఉపాధ్యాయులుపార్టీ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

గోదాదేవి అమ్మవారి నీరాటోత్సవాలు ప్రారంభం

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం ఉమామాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా గోదాదేవి అమ్మవారి నీరాటోత్సవాలు బుధవారం నుండి ప్రారంభం అయ్యాయి. ఆలయంలో ఉదయం నిత్య కార్యక్రమములు పూర్తి చేసిన తర్వాత అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ అచార్యులు సంకర్షణ పల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు, పీసపాటి వెంకట శేషాచార్యులు భాగవతం గోపాల అచార్యులు నండూరి వెంకట రాజగోపాల్ అచార్యులు గోదాదేవి అమ్మవారి నీరాటోత్సవాలలో భాగంగా పుష్పతోటలోనికి తీసుకుని వెళ్లి అక్కడ విశేష ఆరాధనలు నివేదనలు అనంతరం తిరుప్పావై సేవా కాలం నిర్వహించారు. తరువాత తిరుప్పావై లోని మాలే మణివన్న మార్గలి నీరాడువాన్ 26వ పాశురముతో ప్రత్యేక నీరాజనములు సమర్పించారు. తరువాత శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారిని రాజాధిరాజా వాహనము పై అధిష్ఠింప చేసి ఆలయం నుండి స్వామివారు పుష్ప తోట నుండి గోదాదేవి అమ్మవారిని పల్లకీలోను అధిష్ఠింప చేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం ఆలయంలో రాజ భోగ ప్రసాద నివేదనలు తీర్థ గోష్ఠి నిర్వహించారు. గోదాదేవి అమ్మవారి ధనుర్మాస వ్రత దీక్షలో భాగంగా భోగి పండుగ వరకు గోదాదేవి అమ్మవారు పుష్ప తోటలో విశేషాలు ఆరాధన కార్యక్రమాలు ఉంటాయని ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ అచార్యులు చెప్పారు.

"ఘనంగా జరిగిన మేలుకొలుపు ఉత్సవం". తూర్పుగోదావరి జిల్లా కత్తిపూడి గ్రామానికి చెందిన సుమారు 200 మంది భక్తులు స్వామివారి తిరువీధి సేవలు జరిగే మాదవీధులలో బుధవారం ఉదయం మేలుకొలుపు ఉత్సవంలో భాగంగా గోవింద నామస్మరణలతో మేలుకొలుపు ఉత్సవం నిర్వహించారు. అతి పురాతనమైన స్వామివారి మాడ వీధులల్లో ఈ రకంగా గోవింద నామస్మరణలు చేయడం పట్ల స్థానిక శివాలయం చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరరావు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం వీరందరికీ కొండపైన దిగున గల ఆలయంలోనూ దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ అచార్యులు ఆధ్వర్యంలో దర్శన్ సౌకర్యం స్వామివారి క్షేత్ర విశేషం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది కూర్మేశ్వరరావు గురవయ్య గ్రామానికి చెందిన రేజేటి సింగరాచార్యులు పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అలజంగి సమక్షంలో 16వ వార్డు నుంచి వైసీపీలో చేరిన టిడిపి కుటుంబాలు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం పురపాలక సంఘంలో వైసీపీలోకి పలసల పరంపర రోజు రోజుకీ పెరుగుతోంది. నేడు బెలగాం ప్రాంతం 16వ వార్డుకు చెందిన 10 కుటుంబాలు నేడు స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు సమక్షంలో పార్టీలో చేరడం జరిగినది. పార్టీలో చేరిన వారు దత్తి పద్మావతి, దత్తి సాంబాబు, గునుపురు జగదీష్, గునుపూరు నరిషింగ్, దత్తి తాత బాబు, డి నాయుడు బాబు లతో పాటు వారి వారి కుటుంబాలు పార్టీలో చేరగా ఎమ్మెల్యే వారందరినీ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, వార్డు నాయకులు ఎస్ సందీప్ కుమార్, జి దామోదర్, ఇతర నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చలి,వడగాల్పుల మధ్య వివిధ రూపాలలో అంగన్వాడీల సమ్మె, నిరసన

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా అంగనవాడి వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ,పట్టణ నాయకులు బొత్స లక్ష్మి. ఆర్యర్యంలో 30.వ.రోజు సమ్మె యధాతధంగా ఉత్సాహంగా కొనసాగుతుంది.

సమ్మె శిబిరం వద్ద సిపిఎం జిల్లా కమిటి నాయకులు మిరియాబిల్లి తిరపతిరావు,అంగన్ వాడి వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గంటా జ్యోతి, సిఐటియు ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు,ఉపాధ్యక్షులు వారాడ ఇందిర,పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి పాకల సన్యాసిరావు. మద్దతు తెలుపారు. మా జీతములు పెంచేటంతవరకు ప్రభుత్వం, అధికారులు, పాలకులు. ఎన్ని కుట్ర ప్రయత్నములు చేసిన కుట్రలను తిప్పి కొట్టి సమ్మెను కొనసాగిస్తామని పాటలు పాడుతు ఉత్సాహంగా సమ్మె కొనసాగుతోంది.అధిక సంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

నేడు జడ్పీ స్థాయి సంఘ సమావేశాలు

సీఈఓ ఎం. పోలినాయుడు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లా పరిషత్ స్థాయి సంఘాల సమావేశాలను గురువారం నిర్వహిస్తున్నట్లు జడ్పీ సీఈఓ ఎం. పోలినాయుడు పేర్కొన్నారు. స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఉదయం 10.00 గం.ల నుంచి జెడ్.పి.చైర్ పర్సన్ జె. సుభద్ర అధ్యక్షతన జిల్లా పరిషత్ స్థాయి సంఘాల సమావేశాలు జరుగుతాయన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. ఉదయం 10.00గం.లకు 2వ స్థాయి సంఘంతో సమావేశాలు ప్రారంభమవుతాయని తెలిపారు. 10.30 గంలకు 5వ స్థాయి, మధ్యాహ్నం 12.00 గం.లకు 4, 6వ స్థాయి సంఘాలు, మధ్యాహ్నం 3.00 గం.లకు 1, 3, 7వ స్థాయి సంఘాల సమావేశాలు జరుగుతాయని ఆయన వివరించారు. జిల్లా అధికారులు అందరూ తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర ప్రగతి నివేదికలతో జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశాలకు హాజరు కావాలని ప్రకటనలో స్పష్టం చేశారు.

30వ రోజుకు చేరిన అంగన్వాడి పోరాటం

పరవాడ, (విశాఖ సమాచారమ్): 30వ రోజుకు చేరిన అంగన్వాడి పోరాటం బుధవారం పరవాడ తహసిల్దార్ కార్యాలయం శిబిరం వద్ద వంట కాలు పై నిలబడి దండం పెడుతూ నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ప్రాజెక్టు నాయకులు సిహెచ్ దేవి, ఎం రమణి, వరలక్ష్మి ,కుమారి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి చేరిన కశింకోట మండలం, కన్నూరుపాలెం గ్రామ వైకాపా నాయకులు, కార్యకర్తలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): నారా చంద్రబాబు నాయుడు పార్టీ గేట్లు ఎత్తితే వైకాపా జగన్ మోహన్ రెడ్డి తప్ప మొత్తం ఖాళీ అవుతుందని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. సైకో జగన్ రాష్ట్రంలోని వ్యవస్థలను సర్వ నాశనం చేసారని ఆరోపించారు.100రోజులలో జగన్ నిరంకుశ పాలన అంతం అవుతుందని అన్నారు. రాష్ట్రం, భావి తరాల భవిష్యత్తు కోసం నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని అన్నారు. బుధ వారం కశింకోట మండలం, కన్నూరుపాలెం లో సమావేశంలో 20మంది వైకాపా నాయకులు, కార్యకర్తలు టీడీపీలోకి జాయిన్ అయ్యారు. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చంద్రబాబు నాయుడుపై నమ్మకంతోనే వైకాపా నాయకులు పార్టీలోకి వచ్చారని అన్నారు. వైకాపా మునిగిపోయే పడవ అని, అందుకే వైకాపా ఎమ్మెల్యేలు టీడీపీ వైపు చూస్తున్నారని అన్నారు. జగన్ రెడ్డి, వైకాపా రహిత ఆంధ్రప్రదేశ్ టీడీపీ, జనసేన లక్ష్యం అని అన్నారు.అంతకుముందు పంచగ్రామల టీడీపీ శ్రేణులతో సమావేశం అయిన ఆయన భవిష్యత్తుకు గ్యారెంటీ, జయహో బీసీ కార్యక్రమాలపై సమీక్షా నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్ళి బాబు హ్యూరిటి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాయల మురళి, టీడీపీ నాయకులు కుంజ్రపు రాము నాయుడు,కుంజ్రపు అక్కు నాయుడు, పర్రి పాతురాజు,చిరికి సన్యాసి నాయుడు, కన్నురు ఏర్రి నాయుడు సిహెచ్. దుర్గా ప్రసాద్, కన్నుబాబు, ద్వారపురెడ్డి సత్తిబాబు, కచ్చల్ల సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవలో చేసిన అభివృద్ధి పనులు ప్రజా ప్రతినిధుల సమర్ధతకు కొలమానం

దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రజాసేవలో చేసే ప్రతి అభివృద్ధి పని ప్రజాప్రతినిధుల సమర్ధతకు కొలమానంగా నిలుస్తుందనీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు.

మండలంలోని కాశీపురం గ్రామం 43.60 లక్షల రూపాయిలు ఖర్చుతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని, 2.60 కోట్ల రూపాయలతో కాశీపురం నమ్మెడ వరకు ఉన్న రహదారి ప్రత్యేక మరమత్తులు చేపట్టారు. దేవరాపల్లి- తెనుగుపూడి ఆర్ అండ్ బి నుండి మారేపల్లి ఆర్ అండ్ బి రోడ్డు వరకు 1.52 కోట్ల రూపాయలతో ఖర్చుతో నిర్మించిన తారు రోడ్డు శిలాఫలకాన్ని ఆవిష్కరించారఅభివృద్ధి పనులపై జిల్లా పరిషత్ చైర్మన్ ఫిదా అయ్యారు.దేవరాపల్లి కేంద్రంగా కోట్ల రూపాయల ఖర్చుతో జరుగుతున్న అభివృద్ధిని చూసి విశాఖ జిల్లా పరిషత్ చైర్మన్ జాల్లపల్లి సుభద్ర హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల

ప్రారంభోత్సాలకు విచ్చేసిన ఛైర్మన్ ఆరునీకరించిన బస్ స్టేషన్, హుడా నిధులతో సుందరంగా తీర్చిదిద్దుతున్న పార్క్ , సచివాలయం, రైతు భరోసా కేంద్రం, అనువైన రోడ్లను, అదేవిధంగా నూతనంగా నిర్మిస్తున్న మండల పరిషత్ భవనాన్ని మంత్రి చూపించగా విశాఖపట్నంలో ఉన్నట్టుగానే ఉందని ఆమె తెలిపారు. మిచౌంగ్ బాధితులకు పరిహారం అందజేత గత నెలలో మిచౌంగ్ తుఫాన్ కారణంగా పశువులను నష్టపోయిన కె . కోటపాడు మండలం దీక్షితుల అగ్రహారం గ్రామానికి చెందిన పాడి రైతులకు డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లపల్లి సుభద్ర ప్రభుత్వం అందజేసిన 37,500 చేల నష్టపరిహారం చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు, ఎంపీపీ కిలపర్తి రాజేశ్వర, మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, మండల గ్రామ స్థాయి నాయకులు ప్రజాప్రతినిధులు వైసిఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎపి లాండ్ టైట్లింగ్ చట్టం తక్షణం రద్దు చెయ్యాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గత నెలలో అమల్లోకి తెచ్చిన ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, 2022 (ఆంధ్ర ప్రదేశ్ భూమి హక్కుల చట్టం, 2022) ప్రజల పాలిట యమపాశం కాబోతుందనీ తెలుగు దేశం నాయకులు ఆదారి కిషోర్ కుమార్ మండిపడ్డారు. బుధవారం విశాఖ జిల్లా కోర్టు వద్ద న్యాయ వాదుల ధర్నా కి ఆయన సంఘీభావం ప్రకటిం చారు. ఈ శిబిరానికి విచ్చేసి నిరసన కార్య క్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల పాటు ప్రజలలో మమేకమై సేవలు చేసిన రిజిస్ట్రేషన్ వ్యవస్థ, రెవెన్యూ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ ఇక ముందు రద్దు కబోతున్నాయన్నారు.. గత కాంగ్రెస్ పాలకులు ప్రవేశ పెట్టిన వక్ఫ్ చట్టం లాంటిదే ఇది అన్నారు. పైన తెలిపిన చట్టం ప్రకారం భూ ప్రాధికార సంస్థ, టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి (టి ఆర్ ఓ) నియమితమైన తరువాత ప్రజల తాలూకు స్థిరాస్తులన్నీ అట్టి టి ఆర్ ఓ పరిధిలోకి పోతాయన్నారు. మీ ఏల్లలకు మీరు పాలం ఇస్తూ దానపట్టా దస్తావేజు వ్రాయించాలంటే టి ఆర్ ఓ నుంచి అనుమతి పొందాలన్నారు.

మీ అవసరాలకే మీ ఆస్తి అమ్ముకోవాలంటే టి ఆర్ ఓ అనుమతి కావాలి. మీరు బాకీ రాబట్టుకోవడానికి కోర్టు నుంచి తనఖా డిక్రీ పొందితే దాన్ని టి ఆర్ ఓ దగ్గర తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలన్నారు.

టిఆర్ఓ నియమితమైన తరువాత పెండింగులో ఉన్న దావాలను కూడా టి ఆర్ ఓ పరిధిలో ఉంచి నమోదు చేయించుకోవాలి. మీకు భిన్నంగా ఏదైనా కోర్టు తీర్పు వచ్చిన తరువాత మీరు సదరు తీర్పునను పై కోర్టులో అప్పీల్ చేయాలనుకుంటే టి ఆర్ ఓ దగ్గర ముందు నమోదు చేయించుకుని సదరు ధృవపత్రమును సదరు అప్పీలులో జతపరచి మాత్రమే అప్పీలు చేసుకోగలుగుతారు. పై సందర్భాల్లో టి ఆర్ ఓ గనుక మీ వివాదాన్ని నమోదు చేసి సర్టిఫికెటు ఇవ్వకపోయినట్లైతే మీరు వేసిన దావాకాని, అప్పీలు కానీ చెల్లకుండా పోతాయన్నారు.

ఆస్తికి సంబంధించి మీరెవరికైనా పవర్ ఆఫ్ అటార్నీ ఇస్తే సదరు విషయాన్ని టి ఆర్ ఓ దగ్గర నమోదు చేయించుకోవాలి.మీ ఆస్తికి సంబంధించి ఇక ముందు మీరు ప్రతిక్షణం టి ఆర్ ఓ కనుసన్నల్లో బ్రతకాల్సుంటుంది.ఈ టి ఆర్ ఓ స్థానిక శాసనసభ్యుడు లేదా పార్లమెంట్ సభ్యుడు చేతిలో ఉంటాడనీ తెలిపారు. టి ఆర్ ఓ అధికార పార్టీకి కొమ్ముకాస్తూ, తన పరిధిలో జరిగే ప్రతి భూ లావాదేవీలను తన గుప్పెట్లో పెట్టుకుంటాడన్నారు.

ఓటర్ల సవరణ కోసం అందిన దరఖాస్తులను 17వ తేదీ లోగా డిస్పోజ్ చేయాలి

విజయనగరం: ఓటర్ల సవరణ కోసం అందిన దరఖాస్తులను ఈ నెల 17వ తేదీ లోగా డిస్పోజ్ చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. అయితే ఓటర్లు ఆన్లైన్ ద్వారా ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో పొలిటికల్ పార్టీల ప్రతినిధుల తో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కు అందిన ఫిర్యాదులన్నిటికీ వెంటనే సమాధానాలు పంపాలని డి.ఆర్.ఓ కు సూచించారు. ఎన్నికలు జరిగే వరకూ స్పెషల్ కార్యక్రమాలు జరుపుతామని, ఈ కార్యక్రమంలో రాజకీయ ప్రతినిధులు పాల్గొని ఓటరు చైతన్యం కోసం తగు సలహాలు అందించాలన్నారు. బి.ఎల్.ఓ ల నుండి ఈ.ఆర్.ఓ ల వరకూ వారి పాస్ వర్డ్ లను ఎవ్వరికీ షేర్ చేయకూడదని, వారే స్వయంగా ఆపరేట్ చేయాలని, లేని యెడల శిక్షల కు గురి అవుతారని స్పష్టం చేశారు.

ఈ నెల 3 నుండి 9 వ తేదీ వరకు వారం లో ఫారం 6, 7,8,ల కోసం మొత్తం 4321 దరఖాస్తులు అందాయని తెలిపారు. వీటిని ఈ నెల 17 లోపల డిస్పోజ్ చేయాలని ఈ ఆర్ ఓ లకు తెలిపారు.

ఈ సమావేశంలో డి.ఆర్.ఓ అనిత, ఈ ఆర్ ఓ లు వెంకటేశ్వర రావు, సుధా రాణి, దొర, నూకరాజు, వై.సి.పి నుండి రొంగలి పోతన్న, బి.ఎస్.పి నుండి సోములు తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి ఆడుదాం.. ఆంధ్ర పోటీలు ప్రారంభం

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మండల కేంద్రమైన యలమంచిలిలో ఆడుదాం.. ఆంధ్ర మండల స్థాయి పోటీలను బుధవారం నాడు ఎంపీపీ బోడెపు గోవింద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తొలిదశలో సచివాలయ పరిధిలో జరిగిన ఆటల పోటీలు విజయవంతంగా ముగిశాయి. క్రీడాకారులను పరిచయం చేసుకున్నసంతరం గోవింద్ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాల్లో ఆణిముత్యాలను వెలికి తీసి అంతర్జాతీయ సమాజానికి పరిచయం చేయడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడు తుందని తెలిపారు. వ్యాయామం వల్ల బీపీ, షుగర్ వంటి వ్యాధులు కంట్రోల్ లో ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అప్పలనాయుడు, మున్సిపల్ కౌన్సిలర్ సంతోష్,మరిశీశ్వరావు, వైసీపీ నాయకులు రాజు, సర్పింహారావు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాంబిల్లిలో 30వ రోజు అంగన్వాడీల ఆందోళన

రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): మండల కేంద్రమైన రాంబిల్లి తాశిల్దార్ కార్యాయం వద్ద అంగన్వాడీల ఆందోళన 30వ రోజుకు చేరుకుంది. బుధవారం నాడు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.దేవుడునాయుడు పాల్గొని వారికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెదిరింపులతో ఉద్యమాలను ఆపలేరని, అంగన్వాడీలు అడుగుతున్న న్యాయమైన కొర్కెలని, ఇప్పటికైనా మొండి పట్టుదల మానుకొని చర్చలు జరిపి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు మంగ, సుజాత, నూక రత్నం, లక్ష్మి, సంతోషి, అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

కబ్జాదారుల నుండి భూమిని కాపాడండి

భీమునిపట్నం/ తాళ్ళపాలెం, (విశాఖ సమాచారమ్): తాళ్లపాలెం పంచాయతీలో సర్వే నంబర్ 137/2,1లో బోని కృష్ణ రావు,బోని బంగారప్పాదునకు DRNO: 112/1402 పట్ట 1992లో అప్పటి గవర్నమెంట్ మంజూరు చేశారు. ఎస్ఎఫ్ఏ ప్రకారం ఈ సర్వే నంబర్ లో ఐదు ఎకరాల 63 సెంటుల విస్తీర్ణం ఉంది.ఇందులో ఎకరం భూమి ని అప్పటి ప్రభుత్వం ఇస్తే మొక్కలు వేయడానికి వెళ్లితే కొంతమంది వ్యక్తులు ఈభూమి తనదేనంటూ వాళ్ళపై దౌర్జన్యం చేసారని ఆరోపించారు. కొంతమంది రెవెన్యూ వ్యక్తులు ఈ భూమి బడా నాయకుల చేతిలో ఉందని ఈ భూమిని వదిలేస్తే మంచిదని లేని పక్షాన ప్రాణాలే పోతాయని హెచ్చరించారని తెలిపారు.స్థానిక ఎఆర్ఓ,ఎమ్మార్వో ఆర్డీఓ ఎవ్వరికి చెప్పిన సరే పట్టించుకోవట్లేదని వాపోతున్నాను.ఈ పంచాయతీలో అక్రమాలు జరుగుతున్న రెవెన్యూ యంత్రాంగం పట్టించుకోవట్లేదన్నారు. డబ్బులు ఇస్తే ఏ పనైనా జరుగుతుందని ఆరోపిస్తున్నారు.ఎస్సీ ఎస్టీల ప్రభుత్వం అని జగనన్న చెప్తున్నా ఏలుక్క ఎస్సీలకు కనీసం న్యాయం జరగట్లేదని అందుకు కారణం మా కుటుంబమే కారణం మని తెలిపారు. గవర్నమెంట్ మాకు ఇచ్చిన భూమికి,మా కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరుకుంటున్నాను.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345,
8247526179

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రణాళికలు తయారీ పై శిక్షణ

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ది. 12.01.2024 వ తేదిన జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరం లో కాకినాడ జిల్లా మరియు రంపచోడవరం డివిజన్ పరిధిలోని గ్రామ పంచాయతి, మండల, జిల్లా పరిషత్ లకు సంబంధించి సుస్థిర అభివృద్ధి ప్రణాళిక లక్ష్యాల రూపకల్పన పై రెండురోజులు శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసియున్నారు. శిక్షణా కార్యక్రమం లా శ్రీ ఎ. రమణా రెడ్డి, ముఖ్య కార్య నిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, కాకినాడ వారు మాట్లాడుతూ ప్రజలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రణాలికలు రూపొందించి వారిని భాగస్వాములు చేయాలనీ, గ్రామ సభలు నిర్వహించి అభివృద్ధి ప్రణాళికలను తయారు చేయాలనీ తెలియజేస్తూ ప్రతీ మండలంలోని ఈ నెల (1) 17 మరియు 18 తేదీలలో మండల స్థాయిలో GPDP, BPDP శిక్షణా తరగతులు నిర్వహించాలని తెలియజేసినారు. ఈ రోజు శిక్షణా కార్యక్రములో శ్రీమతి కె. భారతీ సౌజన్య జిల్లా గ్రామ పంచాయతీ అధికారి, కాకినాడ జిల్లా మరియు సీనియర్ ప్లాకల్టి ఎ. శ్రీనివాసు, డి.ఎల్.పి.ఒ G.L.N.V. రాఘవన్ లు ముందస్తు అభివృద్ధి ప్రణాళికలు ఎలా తయారు చేయాలో వివరిస్తూ శిక్షణకు హాజరు అయిన వారితో గ్రూప్ ప్రెజెంటేషన్ చేయించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో కాకినాడ డి.ఎల్.పి.ఒ అన్నామణి, డి.పి.ఆర్.సి ఎ.ఒ K.S.V. ప్రసాద్ మరియు డి.పి.ఆర్.సి సిబ్బంది పాల్గొన్నారు.

విక్షిత్ భారత్' లక్ష్య సాధనకు యువత కృషి చేయాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): విక్షిత్ భారత్' (అభివృద్ధి చెందిన దేశం) లక్ష్యం సాధనకు యువత కృషి చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) పథక సంచాలకులు (పీడీ) కాండ్రేగుల శచిదేవి పిలుపునిచ్చారు. శ్రీ గౌరీ గ్రంథాలయంలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువకేంద్రం (ఎన్‌వైకే) ఆధ్వర్యంలో బుధవారం 'మై భారత్,విక్షిత్ భారత్ ఏ 2047' పై డిబేట్ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తైన 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలన్న దృక్పథం, ఆర్థిక వృద్ధి, సామాజిక పురోగతి, పర్యావరణ సుస్థిరత, సుపరిపాలన లక్ష్యాలుగా 'విక్షిత్ భారత్ ఏ 2047 - వాయిస్ ఆఫ్ యూత్' నినాదంతో దేశవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. వ్యక్తి వ్యక్తित्व వికాసంలో విద్యా సంస్థల పాత్ర కీలకమన్నారు. నీటి సంరక్షణ, విద్యుత్తు ఆదా, వ్యవసాయంలో తక్కువ రసాయనాలను ఉపయోగించడం, ప్రజా రవాణాను ఉపయోగించడం ద్వారా సహజ వనరుల సంరక్షణకు దోహదపడాలన్నారు. భవిష్యత్తులో కొత్త కుటుంబాలను, కొత్త సమాజాన్ని సృష్టించబోయేది యువతే అని ఆమె పేర్కొన్నారు.

ఎన్‌వైకే జిల్లా యువజన అధికారి గొర్లి మహేశ్వరావు మాట్లాడుతూ స్వచ్ఛతా అభియాన్‌కు కొత్త శక్తిని అందించడం, జీవనశైలి సమస్యలతో పోరాడడం, యువత మొబైల్ ఫోన్‌లకు మించిన ప్రపంచాన్ని అన్వేషించాలని విజ్ఞప్తి చేశారు. నిర్దిష్ట కాలవ్యవధిలో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకాల ప్రయోజనాలు లబ్ధిదారుకు చేర్చాలన్న సంకల్పంతో వికసిత్ సంకల్ప్ యాత్రను కేంద్రం దేశవ్యాప్తంగా చేపట్టిందన్నారు.

కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం రాష్ట్ర సలహా కమిటీ సభ్యులు కాండ్రేగుల వెంకటరమణ, శ్రీ గౌరీ గ్రంథాలయం మాజీ కార్యదర్శి మల్ల బాపునాయుడు, సభ్యులు మారిశెట్టి శివరామకృష్ణ బొడ్డేడ జగన్నాథ్రావు, డీఆర్‌డీఏ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సి.హెచ్.వరప్రసాద్ పాల్గొన్నారు. కాగా ఈ పోటీల్లో ప్రథమ బహుమతిని వి.లాస్యప్రియ సాధించగా ద్వితీయ, తృతీయ బహుమతులను పి.దివ్యశ్రీ, ఐ.వి.శ్రీవైష్ణవి పొందారు. విజేతలకు డీఆర్‌డీఏ పీడీ కాండ్రేగుల శచిదేవి జ్ఞాపికలను అందజేశారు.

ఆవు దూడలు పుట్టాలి.. రైతన్నకు పాల ఉత్పత్తి పెరగాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఆవు దూడలు పుట్టాలి రైతన్నకు పాల ఉత్పత్తి పెరగాలి అని పశు సంవర్ధకశాఖ అధికారి ఎ డి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలం లోని ములగ గ్రామంలో రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సదస్సు గ్రామ సర్పంచ్ మడక కృష్ణవేణి, విశ్వనాథం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంలో మేలు జాతి ఆడదూ డల ఉత్పత్తి పథకం సదస్సు బుధవారం ములగ గ్రామం లో సర్పంచ్ మడక కృష్ణ వేణి మడక విశ్వనాథము ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంము గా ఏ డీ డా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం కృత్రిమ గర్భధారణ పద్ధతిలో ఉపయోగిస్తున్న సాధారణ వీర్య నాలికులు ద్వారా మగ ఆడ సగం సగం గా ఉందన్నారు పూర్వము పుట్టిన ఆడ దూడ లు వ్యవసాయ రంగానికి ఉపయోగపడే వి అని అన్నారు అందువలన మాకు దూడ లు నిర్వహణ నేడు వ్యవసాయ రంగంలో మగదూడలు బదులు యంత్రాలు చొప్ప జరుగుతుందని తెలిపారు రైతులకు భారం తగ్గాలంటే ఆడ దూడ లు పుట్టే వీర్యం ఉపయోగించి ఆడదూడలును ఎక్కువగా పుట్టించాలన్నారు ఈ కార్యక్రమంలోవైద్యాధికారి జగదీష్ డా జయ కృష్ణ గోపాల్ మిత్ర పాల్గొన్నారు.

ఉత్సాహంగా సాగిన జనభాగీధారి చైతన్య కార్యక్రమాలు

అంబేద్కర్ జీవిత విశేషాలపై లఘు చిత్రాల ప్రదర్శన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో జనభాగీధారి పేరిట నిర్వహించిన చైతన్య కార్యక్రమాలు రెండో రోజు ఉత్సాహభరితంగా సాగాయి. డా. బి. ఆర్. అంబేద్కర్ జీవిత విశేషాలను తెలుపుతూ స్థానిక అంబేద్కర్ భవన్లో పలు లఘు చిత్రాలు ప్రదర్శించారు. అదే విధంగా పలు ఘట్టాలను తెలుపుతూ ఛాయా చిత్ర ప్రదర్శన కూడా జరిగింది. రెండో రోజు కూడా పలువురు దాతలు ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఇక్కడ ప్రదర్శితమైన లఘు చిత్రాల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఉత్తమ చిత్రానికి నగదు బహుమతి రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందజేయనున్నారు. ఈ క్రమంలో బుధవారం స్థానిక అంబేద్కర్ భవన్లో అంబేద్కర్ జీవితంలో చోటు చేసుకున్న పలు ఘట్టాలకు సంబంధించిన లఘు చిత్రాలు ప్రదర్శించగా ప్రేక్షకులు ఆసక్తిగా తిలకించారు. ఛాయా చిత్ర ప్రదర్శనలో ఉంచిన అంశాలు పలువురిని ఆలోచింపజేశాయి.

కార్యక్రమాల్లో డీపీవో శ్రీనివాసరావు, డీఎల్డీవో పూర్ణిమాదేవి, జీపీఎంసీ అధికారులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

దేశంలో సామాజిక న్యాయం కోసం డాక్టర్ అంబేద్కర్ ఉద్యమించారు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈనెల 19వ తేదిన విజయవాడలో జరగనున్న డా. బి.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ఆవిష్కరణ సంబంధించిన పోస్టర్లు బుధవారం విశాఖ పార్లమెంట్ సభ్యులు, వైసీపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవి సత్యనారాయణ స్థానిక జీవీఎంసీ 10 వవార్డ్ రవీంద్ర నగర్‌లో ఆవిష్కరించారు. దేశంలో సామాజిక న్యాయం కోసం డాక్టర్ అంబేద్కర్ ఉద్యమించారని ఎంవివి అన్నారు. అంబేద్కర్ తన దర్శనికతో భారత దేశంలో సమగ్రత, సామాజిక న్యాయం అలుపెరగని పోరాటం చేశారని ఆమె చెప్పారు. దేశం యొక్క విభిన్న స్వరూపాన్ని గుర్తించి శతాబ్దాల నాటి వివక్షను తొలగించే లక్ష్యంతో అణగారిన వర్గాల కొరకై ని స్వార్థంగా పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు బోనీ శివరామకృష్ణ, అల్లంపల్లి రాజబాబు, కె రామన్న పాత్రుడు, పతివాడ వెంకట లక్ష్మి బోండా శ్రీనివాసరావు, పొన్కార సేకర రావు, అధిక సంఖ్యలో మహిళలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

Welcome

SIKHARAM ART THEATRES

HYDERABAD. Regd. No. 416/18

Indian Soul

SWAMY VIVEKANANDA

161th Jayanthi Celebrations

Presenting



SWAMY VIVEKANANDA VISISTA PURASKAR

Swamy Vivekananda Statue Presentation

11-01-2024, on Thursday at 6.00 pm

Venue : KALASUBBA RAO KALAVEDIKA, Sri Thyagaraya Ganasabha, Chikkadpally, Hyd.

Nominations are Invited in the Fields of

Social Service - Corona Warriors - Education - NGO's

Art & CulturePolitical - Music - Dance - Instrumental

Devotional - Jyotishya - Achaka Purohith - Vasthu

Business Field & Other Activities

Last Date for Registration 05-01-2024

G. Krishna
Founder Secretary
9494523562

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక

తెలుగు బ్రాహ్మణ వధూవరుల

వివాహ పరిచయ కార్యక్రమం

విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం

9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003

తేది : 21-01-2024, (ఆదివారం)

సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.

శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ నగరాలలో పనిచేస్తున్న సుమారు 500 మంది వధూవరుల వివరములతో...

రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు

జనహిత మ్యాట్రిమొనీ

9393949345, 8074541283

Compli

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676